మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..
ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో IB (ఇంటర్నేషనల్ బాకాలారియేట్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ SCERT (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్) ల మధ్య నేడు ఒప్పందం..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 361, పేజీలు : 10+4 వెల : 6.50

మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..
ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..
దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా IBని మన పాఠశాల విద్యాశాఖ SCERTలో భాగంగా చేస్తూ ప్రభుత్వ బడుల్లో IB విద్యా విధానం.. జూన్, 2025 నుండి ఒకటవ తరగతితో ప్రారంభించి క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుకుంటూ పోతూ 2037 నాటికి 12వ తరగతి వరకు IBలో విద్యా బోధన.. IB, రాష్ట్రబోర్డుల జాయింట్ సర్టిఫికేషన్..

కేవలం శ్రీమంతుల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉన్న ఇంగ్లీష్ మీడియంలో బోధన, ప్రీ లోడెడ్ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు, ఐఎఫ్‌పీలతో కూడిన డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లు, కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ఆధునిక మౌలిక సౌకర్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంచే టోఫెల్ వంటి పరీక్షలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చి..

నేడు ధనిక, పేద విద్యార్థుల మధ్య ఉన్న విద్యాంతరాలను రూపుమాపేలా అంతర్జాతీయ విద్యాబోధన IBని సైతం ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్న జగనన్న ప్రభుత్వం..

మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..

## ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో IB (ఇంటర్నేషనల్ బకలారియేట్), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ SCERT (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) ల మధ్య నేడు ఒప్పందం..



## క్రమ పద్ధతిలో IB బోధన వైపు..

దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా IBని మన పాఠశాల విద్యాశాఖ SCERTలో భాగంగా చేస్తూ ప్రభుత్వ బడుల్లో IB విద్యా విధానం.. 2024-25 లో టీచర్ల సామర్థ్యం, నైపుణ్యం పెంచేలా శిక్షణ..!
జూన్, 2025 నుండి ఒకటవ తరగతికి IB లో విద్యాబోధన..
జూన్ 2026 నుండి రెండో తరగతికి IB లో విద్యాబోధన..
ఇలా క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుకుంటూ పోతూ
2035 నాటికి 10వ తరగతికి, 2037 నాటికి 12వ తరగతికి IB, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్..



విద్యారంగానికి సంబంధించి ఏ సమస్యలున్నా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్



శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖామాత్యులు

మరిన్ని వివరాలకు త్రిప్పి చూడండి..

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో 31 జనవరి, 2024 నాడు సాయంత్రం 4 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీస్ లో " రాష్ట్ర ప్రభుత్వ SCERT, అంతర్జాతీయ విద్యా బోర్డు IB మధ్య ఒప్పందం". ఈ కార్యక్రమాన్ని అన్ని ముఖ్య ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..

# ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..




## మన విద్యార్థులను IB విధానానికి సన్నద్ధులను చేస్తూ.. గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే ప్రక్రియకు 2019 నుండే శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం.. దీనిలో భాగంగా ఇప్పటికే..


1. ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన - సీబీఎస్ఈ మొదలు IB దాకా ప్రయాణం.. మూడో తరగతి నుండి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్..
2. 9 వస్తువులతో కూడిన జగనన్న విద్యా కానుక కిట్‌లో భాగంగా బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ.. విద్యార్థులకు సులభంగా ఇంగ్లీష్ పాఠాలు అర్థమయ్యేలా..
3. 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత బైజూస్ కంటెంట్..
4. 8వ తరగతి విద్యార్థులకు, బోధించే టీచర్లకు బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్ లు..
5. నాడు-నేడు ద్వారా IBకి అనుగుణంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన..
6. 6వ తరగతి ఆపైన ప్రతి తరగతిలోను డిజిటల్ బోధన.. ఇందుకోసం 6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఉండేలా 62వేల ఐఎఫ్‌పీలు.. ఆధునిక డిజిటల్ విద్యాబోధనకు ఊతమిస్తూ..
7. 1 నుండి 5వ తరగతి వరకు ప్రతి స్కూల్ లో ఉండేలా 45,000 స్మార్ట్ టీవీలు.. ఇంగ్లీష్ ల్యాబ్‌లకు ఊతమిస్తూ..
8. TOEFL: ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో 3వ తరగతి నుండి TOEFL ను ఒక సబ్జెక్ట్‌గా ప్రవేశపెట్టి, తర్ఫీదు ఇస్తూ, TOEFL జూనియర్, ఇంటర్‌లో TOEFL సీనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఈటీఎస్ తో ఒప్పందం..
9. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద తదితర విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఉన్నతికి ఊతం..
10. ఈ 56 నెలల్లో రూ.73,417 కోట్ల వ్యయంతో విద్యారంగంలో సంస్కరణలు..
11. నేడు IBతో ఒప్పందం..
12. 2024-25 విద్యా సంవత్సరంలో 'IB' పై అవగాహన, నైపుణ్యం, సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, SCERT, DIET సిబ్బంది, SSC, ఇంటర్మీడియట్ బోర్డుల సిబ్బందికి శిక్షణ అందించి IB సర్టిఫికెట్లు అందజేత.. ఈ విధంగా IB శిక్షణ పొందిన టీచర్లు ప్రతిష్టాత్మక "IB గ్లోబల్ టీచర్ నెట్‌వర్క్" లో భాగం..



జగనన్న విద్యాకానుక కిట్ తో బడికెళ్తున్న విద్యార్థులు



ఐఎఫ్‌పీలు



ప్రీలోడెడ్ బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లు

## IB విద్యాబోధన ప్రత్యేకతలు..

- ప్రపంచంలోనే అత్యుత్తమ బోధనా పద్ధతి..
- బట్టీ చదువులకు స్వస్తి చెబుతూ థియరీతో పాటు ప్రాక్టికల్ అప్లికేషన్ పద్ధతిలో విద్యా బోధన..
- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు ప్రోత్సాహం
- ప్రస్తుత, భావి తరాల అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపకల్పన, బోధనా విధానం, మూల్యాంకనం..
- క్లాస్ రూమ్ బోధనతో పాటు నైపుణ్యాలు (స్కిల్స్), ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, ప్రాక్టికల్స్ కు సమ ప్రాధాన్యత..
- ఇంటర్ డిసిప్లినరీ కాన్సెప్ట్.. (నిజ జీవిత అంశాలు వివిధ సబ్జెక్టుల దృష్టికోణంలో అధ్యయనం చేయుట)..

- IB విధానంలో విద్యనభ్యసించిన వారికి ఇతరులతో పోలిస్తే ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల్లో ప్రవేశం దొరకడం మూడు రెట్లు అధికం..
- IB విధానంలో విద్యనభ్యసించిన వారికి ప్రపంచస్థాయి ఉద్యోగ అవకాశాలు..



బైలింగువల్ టెక్స్ట్ బుక్స్




టోఫెల్ సర్టిఫికెట్



నాడు-నేడు తో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి

ఐక్యరాజ్యసమితిలో మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు..



శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-1-2024 బుధవారం సంపుటి: 29 సంచిక: 361 పేజీలు: 10+4 వెల: 6.50

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేళ్లు జైలు 5

స్విమ్మింగ్‌పూల్‌లో పడి విద్యార్థి మృతి 9




# పెట్టుబడులే లక్ష్యంగా ప్రాజెక్టులు

**• ఆమోదించిన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు • ఇంధన రంగంలో రూ. 22,302 కోట్ల పెట్టుబడులు, 5,300 మందికి ఉద్యోగావకాశాలు • పలుచోట్ల సోలార్ ప్రాజెక్టులు: సిఎం జగన్**



**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో విస్తారంగా పెట్టుబడులే లక్ష్యంగా పలు ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు. ఇందుకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపిందని వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ప్రభుత్వం ముందుకు తీసుకుని వెళ్తుందన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదంతో ఇంధనరంగంలో రూ. 22,302 కోట్లు పెట్టుబడులు, ప్రత్యక్షంగా 5300 మంది ఉద్యోగ అవకాశాలు దక్కనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ అధ్యక్షతన ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశంమైన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె, రాప్తాడుల్లో 1050 మెగావాట్లు అనంతపురం జిల్లాలో డీ.హీరాహల్, బొమ్మన హళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయనుంది. ఈప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి. నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల ,కర్నూలు జిల్లా ప్యాపిలిమండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడుతూ, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాట్లు చేయనున్న సోలార్ ప్రాజెక్టును అగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు రూ.4వేలు కోట్లు ఖర్చు అవుతుంది. 1000మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చేస్తుంది. రూ.1350కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రం శక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లుతో 600ల మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది. దీనివలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఉపముఖ్యమంత్రి (పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాల నాయుడు ఆర్థిక ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశ్రమలు, ఐటీ, పెట్టు బడుల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కెవిజయానంద్, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ పర్యాటకశాఖ, స్పెషల్ సిఎస్ కె ప్రవీణ్ కుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎస్ యువరాజ్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్యకార్యదర్శి (హేండ్‌లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్) కె.సునీత, రవాణాశాఖ కార్యదర్శి ప్రధ్యుమ్న పరిశ్రమల కమిషనర్ సీహెచ్ రాజశేశ్వర్ రెడ్డి ఎస్ఆర్ఇ డిసిఎపి వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి తదితరులు హాజరు అయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషీ తదితరులు

## 14 మంది ఎంపీల సస్పెన్షన్ రద్దు

**అఖిలపక్ష సమావేశంలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**

**బడ్జెట్ సమావేశాలకు సహకరించాలని వినతి**

**న్యూఢిల్లీ, జనవరి 30:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 31వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. మొత్తం 14 మంది విపక్ష ఎంపిలపై వేసిన సస్పెన్షన్‌వేటును ఎత్తివేస్తున్నట్లు సమావేశంలో కేంద్ర మంత్రిప్రకటించారు. మంగళవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదానికి అన్నిపార్టీలు సహకరించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి విపక్ష పార్టీ సభ్యులను కోరారు. వచ్చే ఏప్రిల్ లేదా మేనెలలోనే ఎన్నికలు జరగనుండటంతో తాత్కాలిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడుతున్నారు. ఈక్రమంలో సాంప్రదాయం ప్రకారం అన్ని రాజకీయ పక్షాలతో పార్లమెంటు హౌస్‌లో సమావేశం >>2

## దివ్యాంగులకు వీలయ్యేలా ఎన్నికలు నిర్వహిస్తాం



**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ మీనా**

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి :** 2024 సార్వత్రిక ఎన్నికలు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. దివ్యాంగులు అందరికీ ఓటు హక్కు ఉండాలి, వారు సానుకూల వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని వసతులు ఉండాలి అనే నివాదంతో ఎన్నికల కమిషన్ పని చేస్తోందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్దా ర్యాంపులు ఏర్పాటు చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు కోరితే ఇంటివద్దే ఓటు నమోదు చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే వికలాంగులు బీఎల్ఓ ద్వారా ఆర్వోకు ఫార్మ్ 12 డి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ మంది వికలాంగులు ఉన్న పోలింగ్ స్టేషన్లలో రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ ఎన్సీసి వంటి సంస్థల నుంచి ఎంపిక చేసిన వ్యక్తులను వాలంటీర్లుగా నియమించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. దివ్యాంగు ఉద్యోగులు, నిండు గర్భిణీ/బాలింత ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వనున్నామన్నారు. అందుకు తగ్గట్టుగానే ఉద్యోగుల సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలను కోరామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో అందరికీ అందుబాటులో ఎన్నికలు రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడంలో దివ్యాంగులు ఎదుర్కొన్న సమస్యలు వాటికి పరిష్కారాలను సూచించాలని దివ్యాంగ సంఘాల ప్రతినిధులను కోరారు. వారి అభ్యర్థన మేరకు జిల్లా స్థాయి నియోజక వర్గ స్థాయి అందరికీ అందుబాటులో ఎన్నికలు కమిటీలలో దివ్యాంగ సంస్థలు ప్రతినిధులను భాగస్వామ్యం చేసే విధంగా ఆదేశాలు జారీ >>2

# ఇంకా మార్పులు, చేర్పులు

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌చార్జిల మార్పుపై సిఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది, ఎక్కడిక్కడ అభ్యర్థుల నియామకం విషయంలో ఆయా సంస్థల నివేదికలతో పాటు, తాను స్వయంగా సర్వే చేయించి తెప్పించుకున్న అప్డేట్ సమాచారాన్ని అనుసరించి ఆయన మార్పులు చేర్పులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలుగా విడుదల చేసిన జాబితాల అనంతరం అలిగిన నాయకులను బుజ్జగించే పనిలోను ఆయన నిమగ్నమై ఉన్నారు. ఇందుకు ఆయన పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు సజ్జల రామ కృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డిల సహకారాన్ని తీసుకుంటున్నారు. వారు అభ్యర్థుల మనోభావాలను వింటున్నారు. సిఎం జగన్ కార్యదర్శి ధనుంజయరెడ్డి ఆయా ప్రాంతాలనుంచి వచ్చిన నేతలతో మాట్లాడుతున్నారు. ఎవ్వరితో మాట్లాడినా తుది నిర్ణయం సీఎం జగన్‌దే అని వారు స్పష్టం చేస్తున్నారు. గత నాలుగు జాబితాల రూపకల్పన అనుసరించిన విధానంలో కాకుండా సీఎం జగన్ నాయకులతో మార్పులు, చేర్పులపై సరళంగా మాట్లాడుతున్నారు. ఆయా నియోజకవర్గ పరిస్థితులను గురించి వివరిస్తున్నారు. మంగళవారం సిఎం కార్యాలయానికి మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎంపీ ఆదాలల ప్రభాకర రెడ్డి, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్(ముమ్మడివరం), పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (మాచర్ల), బుర్రామధుసూధన్(కనిగిరి), ధనలక్ష్మి (రంపచోడవరం), ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు వచ్చారు. సిఎం జగన్ మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్‌తో ఫోన్‌లో ప్రత్యేకంగా మాట్లాడంటున్నారు. వసంత కృష్ణ ప్రసాద్ మంత్రి జోగి రమేష్ విషయంలో అధిష్టానం పట్టించుకోవడం లేదనే అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికే ఆయన టిడిపి టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. నిన్న మంత్రి జోగి రమేష్‌ను నియోజకవర్గ మార్పు అంశంపై సిఎం జగన్ సున్నితంగా మందలించినట్లు సమాచార నేపథ్యంలో వసంతతో సిఎం జగన్ మాట్లాడినట్లు చెబుతున్నారు. వసంతనే తిరిగి మైలవరం నుంచి బరిలో దింపాలనే నిర్ణయంతో అధిష్టానం ఉందంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైకాంగ్రెస్‌పార్టీ రాజకీయం గరంగరంగా ఉంది,. ఇక్కడ ప్రతి అసెంబ్లీ సీటులో తన అనుచరులుండలనే దిశలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఆయన వైఖరిని సిఎం జగన్ తప్పుపట్టినట్లు చెబుతున్నారు. ఎన్నిసార్లు నచ్చచెప్పినా బాలినేని అప్పటికి సరే అని తరువాత మొరాయించడం పట్ల సిఎం జగన్ అసహనంతో ఉన్నారంటున్నారు. ఎస్సీ, బీసీ అభ్యర్థులు తమ చెప్పుచేతల్లో ఉండాలనే ప్రాంతీయ పెత్తందారితనం మానుకోవాలని బాలినేనికి సిఎం జగన్ గట్టిగానే సూచించారంటున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నారంటున్నారు. ప్రస్తుతం ఒంగోలు సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ స్థానాన్ని సీఎం జగన్ తిరస్కరించినట్లు తెలిసింది. ఆయన్ను గిద్దలూరు నుంచి పోటీ చేయాలని సూచించినట్లు సమాచారం. తన కుమారుడు ప్రణీత్‌రెడ్డికి ఒంగోలు ఎంపీ సీటును ఇవ్వాలని బాలినేని కోరుతున్నట్లు గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతుంది. ఈ సీటు ప్రణీత్‌కు ఇచ్చేది లేదని సిఎం జగన్ స్పష్టం >>7

**అలిగిన వైఎస్సార్సీ నాయకులకు బుజ్జగింపు**

**తుది నిర్ణయం సిఎం జగన్‌దే! బాలినేనికి గిద్దలూరు!**

**జోగికి పెనమలూరే! వసంతకు మళ్లీ మైలవరం సీటు?**

## విధ్వంస పాలనకు ముగింపు పలకాలి - చంద్రబాబు

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ వర్థంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందాం.. అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.. మంగళవారం పార్టీకార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బ్రిటీషు వారిని పారద్రోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలన్నారు. మంచికి మద్దతు పలుకుతూ, రామరాజ్య స్థాపనకు మన వంతు కృషి చేయటమే జాతిపితకు మనమిచ్చే అసలైన, ఘనమైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు.

## 'క్రీడల్లో అత్యున్నత స్థానమే లక్ష్యం'

**మంగళగిరి, జనవరి 30,ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని క్రీడల్లో అత్యున్నత స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సముదాయాలను ఏరా ్వటుచేసి క్రీడాకారులకు ఉన్నతమైన శిక్షణ అందిస్తున్నారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరి-తాడేపల్లి నగర పాలకసంస్థ పరిధిలో తెనాలిరోడ్డు అత్మకూరు సమీపంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.8.50కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన షేక్.షంషేర్ ఖాన్ మెమోరియల్ స్విమ్మింగ్ ఫూల్, ఎంటిఎంసి స్కేటింగ్ రింగ్‌ను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి క్రీడా సముదాయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్‌లో క్రీడలను లాంఛనంగా ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ యువతకు, విద్యార్థులకు శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రాచీన కాలం నుండి కూడా గురుకులాల్లో సైతం విద్యార్థులకు విద్యతోపాటు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా క్రీడల్లో శిక్షణ ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం విద్యా సంస్థల్లోనూ విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ >>2

# వైఎస్ ఆశయ సాధనకే షర్మిల కాంగ్రెస్ పగ్గాలు

**బిజెపి తొత్తులుగా జగన్, చంద్రబాబు, పవన్**

**రాష్ట్రంలో రాజన్న రాజ్యం తెస్తాం: సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరా**



మంగళవారం మడకశిరలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరా రెడ్డి

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో:** దేశంలో బిజెపి పార్టీకి అధికారం ఇస్తే దేశం అధోగతి పాలవుతుందని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి దేశానికి చీడ పురుగుల్లాగా ఉన్నాయని వాటిని ప్రోత్సహించరాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మడకశిర పట్టణంలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకురావాలని దృఢ సంకల్పంతో కొత్తగా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన షర్మిలారెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాలో >>2



మంగళవారం కోర్టుకు హాజరైన టిడిపి నేతలు

## సమైక్యాంధ్ర కేసుల్లో టిడిపి నేతలకు విముక్తి

**తీర్పు వెలువరించిన ఎంపి, ఎమ్మెల్యేల కోర్టు**

**కేసులో మాజీమంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, బికె పార్థసారథి ప్రభృతులు**

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో :** సమైఖ్యాంధ్ర కోసం పోరాడి అనేక కేసులు ఎదుర్కొన్న టిడిపి నేతలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో అప్పట్లో సమైఖ్యాంధ్ర కోసం టిడిపి నేతలు చాలా పోరాటాలు చేశారు. నిరసనలు, ధరా ్నలు, దిగ్బంధాలు నిర్వహించారు. ఇలాంటి అనేక అంశాల్లో పోరా డిన పలువురు టిడిపి నాయకులపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. 2013లో అనంత పురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నేతలపై కేసులు నమోదు చేశారు. 147, 149, 336, 427, 506 ఆర్/డబ్ల్యూ14 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. మాజీ >>2

వార్త

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.

-జి.ముర్రే

# మాటల్లోనే గాంధీయిజం!

'జనవరి ముప్పై సోదరా, జాతికి ముప్పైనాదిరా, కరంచంద్ నేదుండినా ఈ నిషా బంద్ కాకుండేనా'.ఎంతో ఆవేదనతో అన్నాడు ఒకకవి. వాస్తవానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయే కాదు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులు ఎందరో మద్యపానాన్ని ఈ దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. కాంగ్రెస్‌పార్టీ కూడా ఎన్నో తీర్మానాలు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ పెట్టింది. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే. ఆనాడు తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవికావు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది.ఎక్కడో చాటు మాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు, బిడియం ఉండేవి. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యం అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఎంతవరకు వెళ్లిందంటే చివరకు వివాహాది కార్యక్రమాల్లో భోజనానికి ముందు మద్యం సరఫరా చేయడం గౌరవంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వం కూడా ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే రోజులు వచ్చాయి. గాంధీ వారసులమని చెప్పుకుంటున్నవారు పార్టీలు వేరైనా గాంధీ సిద్ధాంతాలు అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు యేటా క్రమం తప్పకుండా మహాత్ముని జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తున్న పాలకులు మద్యనిషేధం విషయంలో మాత్రం అందుకు పూర్తిగా భిన్నమైనబాటలో నడుస్తున్నారు. మంగళవారంగాంధీ వర్ధంతినాడు రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలు కేంద్ర పెద్దలెందరో, మరొకపక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర నేతలు గాంధీ సమాధివద్దకు చేరుకొని ఆయనకు నివాళ్లు అర్పించి ఆయన సిద్ధాంతాలతోపాటు ఆయన బాటలోనే నడుస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. దశలవారీగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. అసలు యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని చూస్తే మద్యం ఏస్థాయిలో వినియోగం అవుతుందో తెలుస్తుంది. ఏమిచేసి అయినా మద్యం ద్వారా ఎంత వీలైతే అంత,ఎలా వీలైతే అలా పెంచుకోవాలనే ధ్యేయమే విధానానికి అమలు చేసేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణిపెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపు విధానం ఎవరి ఆలోచనేమో కానీ గ్రామాలకు గ్రామాలనే మద్యం మత్తులో ముంచుతున్నాయి. రికార్డుపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకుండాపోతున్నది. కారుచౌకగా లభించే నాటుసారా, గుడంబా తయారీ కొన్నిప్రాంతాల్లో కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులగొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యం అమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీ పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండా పోయాయి.వారు పదిబట్టీలను పగులగొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి.చివరకు ఎలా వచ్చిందంటే ఈ అక్రమవ్యాపారులను ఎలాగూ నియంత్రించలేమని, కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారుచేసి నాటుసారాతాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రంగుకలిపిన నాటుసారా, రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్ల కలిపి రంగుపొడి చల్లి సీసాలు నింపితే చీప్ లిక్కర్ తయారవుతుంది. తగిన పరిమాణంలో నీళ్ల కలవకపోయినా, వాడేరంగులు కాలంచెల్లినా,ఖాళీ సీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్‌కాస్తా విషతుల్యంగా మారుతుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాలు పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. వ్యాపారులకు ఆదాయం తెచ్చిపెట్టే ఈచీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రస్థానంలో ఉన్నాయి.ఈ చీప్‌లిక్కర్ తాగిలక్షలాది మంది నిరుపేదలు అనేకరోగాల బారినపడి ఆస్పత్రిపాలవుతున్నారు.అందులో కొందరి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరికొన్ని తాగితాగి కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో అసువులు బాస్తున్నారు. ఇంకొందరు కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులబారిన పడుతున్నారు. మొత్తంమీద అనేక రూపాల్లో మద్యం ప్రజాజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నది.తాగుడు కారణంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు లాంటి నేరాలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. కొందరు మైనర్లు కూడా ఈ మత్తుకు అలవాటుపడుతున్నారు. యేడాదియేడాదికి మద్యం సేవించేవారి సంఖ్య పెరిగిపోతున్నది.మద్యం రక్కసిని మట్టుపెట్టడమే అసలైన ప్రజాసంక్షేమం అన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ఇలా మద్యాన్ని ఏరులాపారిస్తూ మరొకపక్క యేటా మహాత్ముని స్మరించుకుంటూ నిర్వహించుకుంటున్న ఆయన వర్ధంతులకు, జయంతులకు అర్థం ఉండదు.

# మాల్దీవ్,మణిపూర్ సమస్యల పరిష్కారం అవసరం

**పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది.మాల్దీవులమీద అరబ్‌దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆప్రభావాన్ని తగ్గించేచర్యలు మనదేశం తలపెట్టాలి.ఆర్థికంగా,రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవులవాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంకలాంటి దేశాలుకూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం.విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి.**



రావులపాటి సీతారాంరావు

సార్వత్రిక ఎన్నికల ముందు భారత ప్రభుత్వాన్ని రెండు సమస్యలు ఇబ్బంది పెడుతున్న సూచనలు కనపడుతున్నాయి. ఒకటి మాల్దీవ్ సమస్య.విదేశాంగశాఖ పరిధిలోది. రెండవది మణిపూర్‌ను అంతర్గత సమస్యగా భావించవచ్చు. మొదట మణిపూర్‌ను పూర్తి అవగాహనతో విశ్లేషిస్తేనే సమస్య పూర్వాపరాలు క్షుణ్ణంగా అర్థంచేసుకోవచ్చు. దాదాపు ఎనిమిది నెలల కిందట మణిపూర్‌లో రెండు జాతుల మధ్యఎడతెగని గొడవలు, తీవ్ర పరిస్థితులు ఉద్రిక్తతలకు దారితీసాయి. లోయ ప్రాంతాలలో ఉండే మొయితీ జాతికి, కొండల్లో ఉండే కుకీ-జో జాతికి ఎన్నాళ్ల నుంచో ఉన్న శతృత్వాలు శృతిమించి, ఒకరినొకరు ద్వేషించుకోవడమే కాకుండా, భీకర పోట్లాటలకు దిగే పరిస్థితులు కూడా ఏర్పడడం తెలిసిన విషయమే! ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం వారిని వెళ్లగొట్టడం నిత్యకృత్యంగా మారిపోవడంతో వలసలు ఎక్కువై ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టాయి. ఎవరి ప్రాంతంలోకివారు వెళ్లిపోలేని పరిస్థితి రోజురోజుకూ ఎక్కువయింది. పిల్లల చదువు కుంటుపడింది. అనారోగ్య పరిస్థితులు పెచ్చరిల్లాయి. రాష్ట్ర ప్రభుత్వపు అధికారం కుకీ-జో వారు నివసించే కొండ ప్రాంతాలలో చెల్లని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌కు కేవలం ఒక జాతికి సంబంధించిన వాడిగానే ముద్రపడటం వలన పరిపాలనలో నిమిత్తమాత్రుడయ్యాడు. అసెంబ్లీ సమస్యను పరిష్కరించే స్థితిలో లేదు. చివరకు మీడియా, ప్రాంతాల ప్రజలు కూడా జాతుల వారీగానే విభజింపబడటమే కాకుండా ఆలోచనా విధానం కూడా ఆ విధంగానే మారటంతో సమన్వయం కొరవడింది. ఆర్మీ-పారా మిలిటరీ దళాలను కూడా ఆ కోణంలో నుంచే చూడటం ప్రభుత్వాలకూ, ప్రజలకూ అలవడింది. ఆర్టికల్ 355ను వాడకుండా శాంతిభద్రతల సమస్యగానే పరిగణించి కేంద్ర ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మణిపూర్ సందర్శన తర్వాత కూడా రెండు జాతుల మధ్య సమస్యలు సమసిపోలేదు.మొరెహో పట్టణంలో హింసాకాండ తర్వాత హోంశాఖకు సంబంధించిన అధికారులు కొందరు అక్కడి ఎం.ఎల్.ఏలు సంఘటిత చర్యలు తలపెడతాం అనటంతో ఈపట్టణ ప్రాంతాలను సందర్శించారు. రెండుజాతులూ పోలీసు వారి ఆయుధాలను వశపర్చుకొని 'డిఫెన్స్ స్క్వాడ్స్'లా పనిచేస్తున్నాయి.ఆవిధంగా ప్రభుత్వాలను లెక్కచేయకుండా మరింత శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండటంతో సామాన్య జనానికి భద్రత, రక్షణ కరవైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం జరుగుతున్న అలజడిని మైనమార్ గొడవ వల్ల వచ్చిన చిన్ తెగకు సంబంధించిన కాందిశీకులపై నెట్టివేసి మరో సమస్యకు దారితీసారు. ఫ్రీ మూమెంట్ రిజైమ్ బార్డర్స్‌లో ఉండటంవల్ల వాణిజ్యపరంగా మణిపూర్‌కు ఉన్న ఆర్థికసౌకర్యాలు కూడా తగ్గే సూచనలు కనపడటమే కాకుండా ఎఫ్.ఆర్.ఎమ్ అరికట్టాలనే ఆలోచన కూడా కేంద్రానికి వస్తుండవచ్చు. ఒక విధంగా డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రించే అవకాశం దీనివల్ల లభిస్తుంది కానీ స్వేచ్ఛగా రెండు దేశాల బార్డర్స్‌లోని ప్రజల మధ్య వాణిజ్యం దెబ్బతినే ఆస్కారమే ఎక్కువగా కనపడుతున్నది. రాహుల్ గాంధీ మణిపూర్‌లో జోడోయాత్ర శాంతికోసం తలపెట్టడం రాజకీయంగా మరో సమస్యను లేవనెత్తింది.దానిని దమనకాండతో ప్రభుత్వం ఎదుర్కోవాలని ప్రయత్నించాలనుకోవడం పౌరులకు దేశంలోఎక్కడైనా తిరుగుతూ పార్టీ విధా



నాలను తెలియపర్చే హక్కునూ, పౌరుల స్వాతంత్ర్యాన్ని నియంత్రించినట్లే అవుతుంది. మణిపూర్ సమస్య ముందే చెప్పినట్లు ప్రభుత్వానికి జటిలమైన సమస్యగా మారి తక్షణ పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వానికి ప్రతికూలపరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకు ఏదో ఒకమార్గం మణిపూర్ సమస్యకుఅన్వేషించక తప్పదు. మాల్దీవ్ దౌత్యపరమైన సమస్య.మాల్దీవ్ దీవులను ఇండియన్ టూరిస్టులు బహుళ సంఖ్యలో దర్శించేవారు. అయితే మాల్దీవియన్ మినిస్టర్లు మన పర్యాటకులపై అవమానకరంగా మాట్లాడిన నేపథ్యంలో ఇండియన్ మాల్దీవుల షోడౌన్ మొదలైంది. మాల్దీవుల దర్శనను బాయ్‌కాట్ చేయాలన్న బలమైన కోరిక భారతీయులలో తలెత్తటంతో మాల్దీవ్ ప్రభుత్వం మినిస్టర్లను తొలగించింది. కానీ సమస్య పరిష్కారం కాలేదు.పైగా మాల్దీవుల్లో ఉంచబడిన ఇండియన్ ఆర్మీ బలగాలమీద కూడా విమర్శలు ఆదీవుల్లో మిన్నుముట్టాయి. అది అసలే నాజూగ్గా ఉన్న సమస్యను మరింత జటిలం చేసింది. పులిమీద పుట్రలా చైనీస్ 'రిసెర్చ్'షిప్ చియాంగ్ హాంగ్ 03' ఫిబ్రవరి నెలలో 'మేల్'లో స్థిరపడే వార్త కూడా మనవిదేశాంగ శాఖను కలవరపరిచింది.హిందూ మహాసముద్రంలో చైనీయుల షిప్స్‌ను స్టేషనరీగా ఉంచటాన్ని భారతదేశం తీవ్రంగా ఆక్షేపించింది. ఈ రిసెర్చ్ నావలు శ్రీలంకను సందర్శించడం ప్రతిఘటించడంతో శ్రీలంక ప్రభుత్వం బ్యాన్ చేసింది. రిసెర్చి పేరుతో మిలటరీ సివిల్ విషయాల సమాచార సేకరణ ఆపే ప్రయత్నం చేసింది. కొత్త ముయిజూ ప్రభుత్వం మన ప్రభుత్వంతో ఉన్న హైడ్రో గ్రాఫీ అగ్రిమెంట్‌ను రద్దుచేయడం ఇందుకు ప్రతిగా చేయడం గమనించదగ్గ విషయం. ఇండియన్ వ్యతిరేకప్రచారంతో ముయిజూ ఈ మధ్య జరిగిన ఎన్నికలలో గెలిచాడు. అంతేగాదు ఇండియన్ అధికార గణాన్ని మాల్దీవుల నుంచి నెట్టివేసే ప్రయత్నంతోపాటు టర్కీ,యుఎఇ, చైనాను సందర్శించటమే ముఖ్యకార్యక్రమంగా పెట్టుకోవడం మనకు అలజడి కలిగించే విషయమే. ప్రధాని నరేంద్రమోడీ ముయిజా, డిసెంబర్‌లో కలిసి హైలెవెల్ కోర్ గ్రూప్'ను సమస్యల పరిష్కారానికి నెలకొల్పారు కూడా.విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా మాల్దీవ్ విదేశాంగ మంత్రిని తదితర ముఖ్యులను పోయినవారం కలిశారు.మాల్దీవులు ఇతర బలమైన దేశాల సహాయ సహకారాలు ఆర్థికంగా,రక్షణపరంగా పొందాలని తాపత్రయపడటం మనదేశం ప్రత్యేక దృష్టిపెట్టాల్సి న విషయమే. సార్వభౌమాధికారం రెండు దేశాలకూ ముఖ్యమే కానీ రెండుదేశాలమధ్య పొరపొచ్చాలు,గొడవలు, తలెత్తి పెద్దసమస్యలుగా మారకుండా ఉండటం కూడా ముఖ్యమే. 'యాంటీ ఇండియా' పాలసీ కొత్త ప్రభుత్వానికి మేలు చేయలేదన్న నిజాన్ని'మేలు'లో జరిగిన మేయర్ ఎన్నికలను ఈ మధ్య ముయిజీ ప్రభుత్వం కోల్పోవడం నిరూపించింది.ఆ విషయం మాల్దీవ్ ప్రభుత్వాన్ని ఇరుకులో పడేసింది కూడా. రాబోయే పార్లమెంట్ ఎన్నిలపై ఆ ప్రభావం ఉంటుందేమోకానీ మాల్దీవ్ ప్రభుత్వం భయపడుతున్నది. అందుకనే చైనా నావలను పోర్టును సందర్శించడం వరకే పరిమితి చేసి కట్టడి చేసింది. ఇది ఒక విధంగా మన నిశ్శబ్ద విదేశీ దౌత్యం ఫలితాలు చూపుతున్న దానికి నిదర్శనంగా భావించవచ్చు. సమతుల్యతతో సమన్వయంతో కూడిన విదేశాంగ చర్యలు మాల్దీవ్ తీర సమస్యలకు పరిష్కారంగా మారి రెండుదేశాల మధ్య మళ్లీ సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని కోరటంలో తప్పులేదు. పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది. మాల్దీవుల మీద అరబ్ దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆ ప్రభావాన్ని తగ్గించే చర్యలు మనదేశం తలపెట్టాలి. ఆర్థికంగా, రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవుల వాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంక లాంటి దేశాలు కూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం. విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. •

# ఉరి తీరు మారేనా! ఇది సబబేనా?

డి.జె.మోహన్‌రావు


జనవరి 25,2024న అలబామా నైట్రోజన్ హైపోక్సియాను ఉపయోగించి కెన్నెత్ స్మిత్‌ను ఉరితీసింది. ఇది అమెరికన్ చరిత్రలో మొదటిది. ఈ పద్ధతి సెకన్లలో అపస్మారక స్థితికి కారణమవుతుందని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టులకు హామీ ఇచ్చినప్పటికీ నైట్రోజన్ వాయువు ప్రారంభమైన తర్వాత మిస్టర్ స్మిత్ చాలా నిమిషాల పాటు మేల్కొని కనిపించినట్లు అతను మరి కొన్ని నిమిషాలపాటు గట్టిగా ఊపిరి పీల్చుకునే ముందు కనీసం రెండు నిమిషాలు వణుకుతున్నట్లు, మెలితిప్పినట్లు సాక్షులు నివేదించారు. మిస్టర్‌స్మిత్ అలబామాలోని జెఫర్సన్ కౌంటీలో 1988లో ఎలిజబెత్ సెన్నెట్ హత్యకు పాల్పడి దాదాపు 34 సంవత్సరాలుగా మరణశిక్షలో ఉన్నాడు. యు.యస్‌లో ఉరి, విద్యుద్ఘాతం, గ్యాస్ చాంబర్, ఫైరింగ్ స్క్వాడ్, ప్రాణాంతకమైన ఇంజక్షన్ వంటివి అమలు చేయడానికి ప్రాథమిక సాధనాలు. సాధారణంగా ప్రాణాంతక ఇంజెక్షన్లలో ఉపయోగించే మందులను అందించడానికి ఔషధ తయారీదారుల ప్రతిఘటన కారణంగా కొన్ని దేశాలు ఇప్పుడు ప్రాణాంతక ఇంజెక్షనుకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుమతిస్తున్నాయి. లెథల్ ఇంజెక్షన్ అనేది అమలులో అత్యంత విస్తృతంగా ఉపయోగించే పద్ధతయినా కూడా మిగిలిన విధానాలను అమలు చేస్తున్నాయి. యునైటెడ్ స్టేట్స్‌లో ఒక ఖైదీని ఉరితీయడం పట్ల యు.యస్ మానవ హక్కుల చీఫ్ తీవ్రవిచారం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం ప్రకారం స్మిత్‌కు నైట్రోజన్ అస్ఫిక్సియేషన్ ద్వారా ఉరిశిక్ష విధించడం హింస, క్రూరమైన, అమానుషమైన శిక్షగా పరిగణించబడుతుందని ఈ పద్ధతి ద్వారా అమలు చేయడానికి ముందు అలబామా మత్తు ఎటువంటి ఏర్పాటు చేయలేదని, అమెరికన్ వెటర్నరీ మెడికల్ అసోసియేషన్ ఈ పద్ధతిలో అనాయాసంగా ఉన్నప్పుడు పెద్ద జంతువులకు కూడా మత్తుమందు ఇవ్వాలని సిఫార్సు చేస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి రవీనా శందసాని అన్నారు. ప్రతి సంవత్సరం, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ మునుపటి సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మరణశిక్ష వినియోగంపై నివేదికను రూపొందిస్తుంది. 2022లో మరణశిక్షకు సంబంధించిన కీలక సంఖ్యలు, గణాంకాలు ఇలా ఉన్నాయి. 2022లో మొత్తం 883 మరణశిక్షలు నమోదయ్యాయి. చైనా ప్రపంచంలోనే అగ్రగామిగా ఉరితీసింది. చైనా, ఇరాన్, సౌదీ, అరేబియా, ఈజిప్ట్, యుఎస్‌ఎ 2022లో అత్యధికంగా నమోదైన మినహాయింపులు కలిగిన దేశాలు. సౌదీ అరేబియాలో నమోదైన 196 మరణశిక్షలు ఈ దేశంలో 30ఏళ్లలో అత్యధిక వార్షిక మరణశిక్షలు. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి.2022 చివరి నాటికి 28,282 మందికి మరణశిక్ష విధించబడింది. 2017 నుండి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో న్యాయపరమైన ఉరిశిక్షలు నమోదయ్యాయి. సౌదీ అరేబియాలో ఒక్కరోజే 81 మందికి ఉరిశిక్ష అమలు చేశారు. 20దేశాలు ఉరిశిక్షలను అమలు చేశాయి. ఆరుదేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. 2022లో నమోదైన ఉరిశిక్షలు ఐదేళ్లలో అత్యధికస్థాయికి చేరుకున్నాయి. మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికాలోని అత్యంత అపఖ్యాతి పాలైన ఉరిశిక్షకులను హతమార్చారు. మరణశిక్షపై వార్షిక సమీక్షను విడుదల చేస్తూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. 20 దేశాల్లో మొత్తం 883 మందికి మరణశిక్ష విధించబడింది. ఇది 2021 కంటే 53 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత యేడాది చైనాలో అమలు చేయబడిన వేలాది మందిని చేర్చని ఉరిశిక్షలలో ఈపెరుగుదల దేశాలునాయకత్వం వహించాయి. మధ్యప్రాచ్యం,ఉత్తర ఆఫ్రికాలో, నమోదు చేయబడిన గణాంకాలు 2021లో 520 నుండి 2022లో 825కి పెరిగాయి. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి. సౌదీ అరేబియాలో గణాంకాలు మూడు రెట్లు పెరిగాయి. 2021లో 65 నుండి 2022లో 196కి, 30 యేళ్లలో ఆమ్నెస్టీ నమోదు చేసిన అత్యధికం. అయితే ఈజిప్ట్ 24 మంది వ్యక్తులను ఉరితీసింది. 2022లో ఐదు దేశాల్లో అఫ్ఘానిస్థాన్, కువైట్, మయన్మార్, పాలస్తీనా, సింగ పూర్ ఉరిశిక్షలు మళ్లీ ప్రారంభించబడ్డాయి. 2021తో పోల్చితే 2022లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించబడిన వారి సంఖ్య రెండింతలు పెరిగింది. డ్రగ్ సంబంధిత ఉరిశిక్షలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించాయి. ఉరిశిక్షల్లో దాదాపు 40శాతం మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు సంబంధించినవే. ముఖ్యంగా తరుచుగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారు ఈ కఠినమైన శిక్షద్వారా అసమానంగా ప్రభావితమవుతారు అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామార్డ్ అన్నారు. ఉరిశిక్షలు కొనసాగుతున్నప్పటికీ వ్యక్తులపై విధించిన మొత్తం మరణశిక్షల సంఖ్య అలాగే ఉంది. 2021లో 2,052 నుండి 2022లో 2,016కి స్వల్పంగా తగ్గింది. ఈ దుర్భరమైన నేపథ్యంలో ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. •

# 'రామరాజ్యం'లో పన్నుల పాలన?



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ సందర్శించిన సందర్భంగా రామరాజ్యం పాలన ప్రేరణ తమ పాలన కొనసాగుతున్నట్టు, రామరాజ్యంలో మాదిరిగానే దేశంలో పన్నుల వ్యవస్థ అమలు చేస్తున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల సంపాదనే పరమావధిగా మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న నేతలు తమకు శ్రీరాముని సుపరిపాలనే తమకు ఆదర్శమని,రాముడి మాటే తమ మాట అని ప్రకటించడం విడ్డూరంగా ఉంది. శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాట కోసం 14 సంవత్సరాలపాటు అడవులకు వెళ్లాడు. మోడీ మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని, తిరుపతి వెంకటేశుని సాక్షిగా ప్రకటించి 14 నెలలు కూడా కాకుండానే మాటతప్పి రాష్ట్రానికి మొండి చేయి చూపించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోప్రాజెక్టు నిర్మాణానికి మాత్రమే నిధులు ఇస్తాం, పునర్వాసానికి నిధులు ఇవ్వమంటూ మడత పేచీలు పెడుతున్నారు. రెవెన్యూ లోటు, కరవు జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు వంటి అంశాల ఊసు లేకుండాపోయింది. ఒకటే దేశం ఒకటేపన్ను విధానం అంటూ దేశంలో జిఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) విధానం ప్రారంభిస్తూ పెట్రోలియం ఉత్పత్తులపై రికార్డుస్థాయిలో పన్ను విధించారు. ప్రస్తుతం ఒక లీటరు పెట్రోల్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 19.90లు, డిజిల్‌పై రూ.15.80లు వంతున ఎక్సైజ్ టాక్స్. రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో 27శాతం పన్ను విధిస్తున్నారు.అంతేకాకుండా అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరల ఆధారంగా పెరగడం, తగ్గడం ఉంటుందని ప్రకటించారు. వాస్తవంలో అందుకు విరుద్ధంగా ధరలు పెరిగినప్పుడు ధరలు పెంచుతూ, తగ్గినప్పుడు మాత్రం తగ్గిన ఫలితం ప్రజలకు అందకుండా సెస్సుల రూపంలో అదనంగా పన్నులను విధిస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతి లీటరు పెట్రోల్‌పై రూ.32.9లు,డీజిల్‌పై రూ.31.8లు వంతున సెస్ రూపంలో అదనంగా ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. సహజంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా లభిస్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వం విధించే సెస్సుల ద్వారా లభించే ఆదాయం మొత్తం కేంద్ర ప్రభుత్వానికే చెందుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు రూపాయి




కూడా లభించదు. కేంద్ర ప్రభుత్వానికి 2022-23వ సంవత్సరంలో పెట్రోలియం ఉత్పత్తుల జిఎస్‌టి ద్వారా 3,70,365.2 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది.ఈ మొత్తంలో సెస్‌లద్వారా వచ్చినది 21,444.7 కోట్ల రూపాయలు. ఇంటిగ్రేటెడ్ జిఎస్టీ ద్వారా 22,235.8 కోట్ల రూపాయలు. సెంట్రల్ జిఎస్టీ ద్వారా 13,011.6 కోట్లరూపాయల ఆదాయం పొందింది. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పిన మాటకు విరుద్ధంగా ప్రజలపై వేల కోట్ల రూపాయల మేరకు అధిక భారాన్ని మోపడం రామరాజ్యం ఎలా అవుతుందో ఏలినవారికే తెలియాలి. ఇక సర్వీస్ టాక్స్ పేరిట హోటల్ భోజనం చేయడం మొదలుకొని ఇల్లు కొనుగోలు వరకు ఏ రంగాన్ని వదలకుండా విచ్చలవిడిగా పన్నులు విధిస్తున్నారు. ట్రావన్ కోర్ సంస్థానంలో తల్లిపాలపైపన్నులు విధించినట్టుగా, తల్లిదండ్రులు పిల్లలకు చేసే సేవలకు, పిల్లలు తల్లిదండ్రులకు చేసే సేవలకు, భార్య భర్తకు, భర్త భార్యకు చేసే సేవలకు కూడా సర్వీస్ టాక్స్ విధించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పన్నులు పెంచాలి. ఆదాయం పెంచుకోవాలనే సూచనలు అందిస్తోంది. గతంలో ప్రజలకు సంబంధించిన గృహాలకు ఇంటి పన్నుమాత్రమే ఉండేది.ఇప్పుడు చెత్తపన్ను పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఇంటిపన్నులు పెంచాలంటే అయిదు సంవత్సరాలకు ఒకసారి అసెస్‌మెంట్ చేసి,ప్రజల ఆమోదంతో పన్నులు పెంచేవారు. ప్రస్తుతం అసెస్‌మెంట్ విధానానికి స్వస్తి చెప్పి ప్రతి యేడాది 12 శాతం పన్నుపెంచుతున్నారు. ఇది చాలదన్నట్లుగా కేంద్రప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పట్టణాలు, నగరాలలో చెత్తపన్ను పేరుతో ప్రతినెల300 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈవిధంగా చెప్పుకొంటూపోతే ఎన్ని రంగాల్లో సర్వీస్ టాక్స్ పేరుతో ప్రజలపై భారం పడుతోందో చెప్పడం సాధ్యంకాదు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఉదాహరణకి మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి 2022-23వ సంవత్సరంలో 73వేల కోట్ల రూపాయలు కేటాయించగా, 2023-24వ సంవత్సరంలో 60వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. బడా బాబులకు లక్షలకోట్ల రూపాయలు ఎగుమతులు, దిగుమతులలో రాయితీ ఇవ్వడమే కాకుండా లక్షల కోట్ల రూపాయల బకాయిలు రద్దు చేస్తున్నారు. 2023 మార్చి నాటికి 2,09,144 కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసినట్టు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. పాలకుల మాటలకు చేష్టలకు ఏమాత్రం పొంతన లేకుండా ఉంది. పాలకులు ప్రజలకు అందిస్తున్నది రామరాజ్యపాలన లేక పన్నుల పేరిట దోపిడీ చేసే దోపిడీదారుల పాలనో తెలుసుకోలేని అమాయకులు కారని తెలుసుకోవడం మంచిది. •

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియట్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

## ప్రజావాక్కు



### కరవు భత్యం మంజూరు చేయాలి

కొత్తగా కొలువు తీరిన కొత్తప్రభుత్వం ఇప్పటివరకు కరవు భత్యం మంజూరు చేయలేదు. కొలువు తీరగానే కరవు భత్యం ఇస్తామని చెప్పిన కొత్త ప్రభుత్వం కరవు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు వల్లే తమ ప్రభుత్వం ఏర్పడిందని స్వయంగా సి.యం పలుసార్లు చెప్పడం జరిగింది. నూతన సంవత్సరం సంక్రాంతి కానుకగా డిఏ ప్రకటిస్తారనే ఆశలోఉద్యోగ,ఉపాధ్యాయులుఉన్నారు. కానీ ప్రకటించకపోవడం వల్ల నిరాశకు గురయ్యారు. ఇప్పటికే నాలుగు డి.యేలు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రి త్వరగా నిర్ణయం తీసుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని డి.ఏలను ఒకేసారి మంజూరు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైలెన్సర్లరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు.శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### అతిక్రమిస్తున్న రూల్స్

ట్రాఫిక్ రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలామంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసి చేతులు దులుపేసుకుంటున్నారు. మరలా పాపం జనాలు అవి ఏదో కష్టంకుఓర్చి అలవాటు చేసుకుంటే ఎవరో మంత్రివర్యులు వస్తున్నారో ఇంకా ఎవరో పెద్ద మనుషులు వస్తున్నారో అని సడెన్‌గా రూల్స్ మార్చేస్తున్నారు. ఇక వాహనాలు నడుపువారు ఎక్కడ వరకు వెళ్లి చుట్టూ తిరిగి గమ్యం చేరుకోవాలో తెలియడం లేదు. ఈ అవకతవలకపై దృష్టి పెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### వలంటీర్లు పార్టీ కార్యకర్తలా?

అవును వలంటీర్లు పార్టీ కార్యకర్తలే. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి తెలిసిన విషయమేఇది. నాడుప్రభుత్వం వలంటీర్లను నియమించిన వేళఅంబటిరాంబాబు, విజయసాయి రెడ్డిలతోపాటు మిగతా వైసిపి పెద్దలు ఎందరో బహిరంగంగా అదే మాట అన్నారు. మరి నేడు సాక్షాత్తు ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ సభలో వలంటీర్లు తమ కార్యకర్తలేనని అంగీకరించారు. ప్రభుత్వ ఖజానా నుండి ప్రజల సొమ్మును కార్యకర్తలైన వలంటీర్లకు యేటా 1500 కోట్ల రూపాయలు వేతనంగా ఇచ్చి పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. ప్రజలకు సేవచేయడానికి వలంటర్లీలను నియమిస్తేవాళ్ల చేసిందేమీ లేదు. 50శాతం పైగా వలంటీర్లు స్వగ్రామాలలో లేరు. పట్టణాలకు చదువుల నిమిత్తంవెళ్లిపోతున్నారు. ఏదో మొక్కుబడిగా ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే పింఛన్లు పంపిణీ మాత్రమేకనబడుతుంటారు. అర్హులకు పింఛన్లుఅందేది తక్కువ. అర్హులుకాని వారికే ఎక్కువ.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యార్థులకు మోడి సూత్రాలు

ప్రధాని మోడీ నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. పరీక్షల ముందు విద్యార్థులలో ఒత్తిడిని, భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని 2018లో ఈ కార్యక్రమం ప్రారంభించారు.జనవరి 29న నిర్వహించిన ఈపరీక్షా పే చర్చ 7వఎడిషన్‌ను 2.26కోట్లమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వీక్షించారు. పోటీ సవాళ్లు జీవితంలో ప్రేరణగా నిలుస్తాయని,మీరుమీతోనే పోటీపడాలని ప్రధాని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చవద్దని, పిల్లల రిపోర్టు కార్డు విజిటింగ్ కార్డుగా చూడొద్దని సూచించారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయండి

ఎపిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.అహోబిలం, శ్రీశైలం,మహానంది,యాగంటి, బనగానపల్లె, రవ్వలకొండ, నవనందిక్షేత్రాలు, మంత్రాలయం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. బెలుంగుహలు ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. వీటిని చూడడానికి తెలంగాణా నుంచి దేశంలో ఎన్నో ప్రాంతాల నుంచి భక్తులు పర్యాటకులు వస్తుంటారు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గాంధీ మార్గమే నేటికీ అనుసరణీయం



మంగళవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మహాత్ముని 76వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు

**న్యూఢిల్లీ, జనవరి 30:** మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ప్రధాని మోడీ ఘననివాళులర్పించారు. అంతేకాకుండా దేశం కోసం ప్రాణత్యాగాలుచేసిన అమరులందరికీ కూడా నివాళులర్పించారు. మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగాకూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమరుల త్యాగాలే స్ఫూర్తిగా దేశ అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తామని ఆయన అన్నారు. ప్రధానమంత్రితో పాటురాజ్‌ఘాట్‌కు వచ్చిన వారిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించి అక్కడ జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా నివాళులర్పించి ఈసందర్భంగా గాంధీజీ చేసినకృషిని గుర్తుచేసుకున్నారు. స్వదేశీస్ఫూర్తిని నింపిన ఘనత మహాత్మాదేనని అహింసామార్గంలోనే పయనించి స్వాతంత్ర్య సాధనకు అవిరళకృషిచేసిన గాంధీజీ మార్గమే నేటితరానికి అనుసరణీయమని అన్నారు. బిజెపిజాతీయ అధ్యక్షుడు జెపినడ్డా నివాళులర్పిస్తూ బాపూజీ చూపించినమార్గం ప్రతి తరానికి ఆచరణీయమని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకోవాలని, స్వయంసమృద్ధి, స్వదేశీ నినాదం, స్వాతంత్ర్య ఉద్యమాలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని జెపి నడ్డా తన ఎక్స్ ఖాతాలో ట్వీట్‌చేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ మహాత్మా చేసిన కృషిని జాతి ఎప్పటికీ మరువదని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటి సిఎం బ్రజేష్‌పాథక్‌లు కూడా లక్నోలో గాంధీజీకి నివాళులర్పిచారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి చెన్నైలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సిద్ధికి మహాత్మాచేసిన త్యాగాలకు గుర్తుగా ఆయన వర్ధంతిరోజున దేశం అమర వీరుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. 1948 జనవరి 30వ తేదీన మహాత్మాగాంధీని నాథూరామ్‌గాడ్సే తుపాకితో కాల్చారు.

బిజెపి నేత హత్యకేసు

# 15 మందికి ఉరిశిక్ష
## కేరళ కోర్టు సంచలన తీర్పు

**తిరువనంతపురం, జనవరి 30:** కేరళలోని అలప్పుజ కోర్టు మంగళవారం ఓ సంచనల తీర్పు ప్రకటించింది. కేరళకు చెందిన బిజెపి ఒబిసి నేత రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ)కి చెందిన 15 మంది సభ్యులకు ఉరి శిక్ష విధిస్తూ అలప్పుజ కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి నేతను హత్య చేసిన తీరు చాలా క్రూరంగా ఉందని, దోషులకు గరిష్ట శిక్ష విధించాలన్న ప్రాసిక్యూషన్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఈ తీర్పు ఇచ్చింది. కేరళ బిజెపి ఒబిసి విభాగం నేత రంజిత్ శ్రీనివాసన్‌ను శిక్షణ పొందిన కిల్లర్ స్క్వాడ్ సభ్యులు అతని తల్లి, బిడ్డ, భార్య ముందే క్రూరంగా చంపడం ఓ అరుదైన హత్య అని ప్రాసిక్యూషన్ చేసిన వాదనతో అలప్పుజ కోర్టు న్యాయమూర్తి ఏకీభవించారు. దీంతో ఈ హత్యకు కారణమైన 15 మందిని దోషులుగా నిర్ధారిస్తూ వీరికి ఉరిశిక్షను ఖరారు చేసింది. 2021 డిసెంబర్ 19న ఈ హత్య జరిగింది. ఇందులో పిఎఫ్ఐతో పాటు సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) సభ్యులు కూడా పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న 15 మందిలో ఒకరి నుంచి ఎనిమిది మంది వరకు ప్రత్యక్షంగా ప్రమేయం ఉన్నట్లు ఈ యేడాది జనవరి 20న అలప్పుజ కోర్టు నిర్ధారించింది. నలుగురు వ్యక్తులు హత్యకు పాల్పడినట్లు గుర్తించింది. నేరంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు వీరు మారణాయుధాలతో సంఘటనా స్థలానికి వచ్చారు. శ్రీనివాసన్ తప్పించుకోకుండా అడ్డుకోవడంతో పాటు అతని అరుపులు విని ఇంట్లోకి ఎవరైనా రాకుండా చేయడం వారి లక్ష్యంగా తేలింది.

# 103 యేళ్ల వృద్ధుడు పిన్నవయసు మహిళతో వివాహం

**భోపాల్, జనవరి 30:** మధ్యప్రదేశ్ అరుదైన ఘటన చోటుచేసుకుంది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఓవ్యక్తి ఒంటరితనంతో జీవించలేక తన భోపాల్‌కు చెందిన హబీబ్ నజర్ దేశ స్వాతంత్ర్యం కోసంపోరాడారు. ప్రస్తుతం ఆయన వయసు 103 యేళ్లు. గతంలో ఆయనకు రెండు వివాహాలు జరిగాయి. ఇద్దరు భార్యలుకూడా మరణించారు. ఆ తర్వాత ఆయనను పట్టించుకునే వారు లేకుండా పోయారు. దీంతో ఒంటరితనంతో బాధపడుతున్న ఆయన మరో పెళ్లి చేసుకున్నారు. భర్తకు కోల్పోయిన 49 యేళ్ల ఫిరోజ్ జహన్‌ను వివాహమాడారు. గతేడాదే వీరి పెళ్లి జరిగినా, వీరికి సంబంధించిన ఫోటోలు తాజాగా వైరల్‌గా మారాయి. నజర్ మాట్లాడుతూ, 'జీవితంలో నాకు ఎలాంటి లోటు లేదు. రెండో భార్య మరణించిన తర్వాత ఒంటరితనంతో జీవించలేకపోయా. అందుకే ఫిరోజ్‌సమ్మతితో ఆమెను మూడోవివాహం చేసుకున్నా' అని పేర్కొన్నారు. తాను ఓ వృద్ధుడిని పెళ్లి చేసుకోవడంలో ఎవరి బలవంతం లేదని, ఆయన పూర్తిఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది.

# పూర్ణియాకు చేరిన రాహుల్ జోడోయాత్ర



**పూర్ణియా(బీహార్), జనవరి 30:** కాంగ్రెస్ నాయకుడు, ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మంగళవారం బీహార్‌లోని పూర్ణియా జిల్లాలోకి ప్రవేశించింది.లోక్‌సభ ఎన్నికలకుగాను ప్రచారాన్ని ఇక్కడినుంచే షురూచేస్తారు. కిషన్‌గంజ్ జిల్లాలో ప్రవేశించిన రాహుల్‌గాంధీ బీహార్‌లోని అరారియా జిల్లాలో రాత్రికి బసచేసి అనంతరం మంగళవారం తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగానే మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాహుల్ వెంట స్వరాజ్ అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్‌కూడా పాల్గొన్నారు. పూర్ణియా ర్యాలీలో రాహుల్‌గాంధీ వెంట ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకూడా పాల్గొన్నారు. ఇండియా కూటమినుంచి బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైదొలగడంతో నెలకొన్న అనిశ్చితి అపోహలను నివృత్తిచేసేందుకు కూటమి నేతలందరూ కూడా ర్యాలీకిరావాలని నిర్ణయించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిలేష్‌ప్రసాద్‌షింగ్, లాలూప్రసాద్, తేజస్వి యాదవ్‌లు కూడా ఈ ర్యాలీలోకి వచ్చినట్లు చెపుతున్నారు. పూర్ణియాకు వచ్చేందుకు ఈడీ సమన్ల కారణంగా తేజస్వియాదవ్ రాలేరేమోనని భావించినా ఇద్దరూకూడా హాజరయ్యారనిఅంచనా. 70 ఏళ్లకుపైబడిన లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఇడి అధికారులు తొమ్మిది గంటలపాటు విచారణ చేసారు. అలాగే కుమారుడు తేజస్వియాదవ్‌ను కూడా హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

తండ్రి రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో భూములిస్తే ఉద్యోగం కుంభకోణం పేరిట నమోదయిన కేసుల్లో సిబిఐ, ఇడి దర్యాప్తు సంస్థలు విచారణలు చేస్తున్నారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ ప్రధాన కారనయదర్శి దీపాంకర్ భట్టాచార్య పూర్ణియా ర్యాలీలో పాల్గొంటున్నట్లుప్రకటించారు. దాదాపు గత ఏడాది మాత్రమే బీహార్‌కు హాజరయిన రాహుల్‌గాంధీ కూటమినుంచి వైదొలిగిన నితీష్‌కుమార్‌పై నేరుగా ప్రత్యక్షవిమర్శలకు దిగడంలేదు. ఒత్తిళ్లకారణంగానే మారారని, మళ్లీ తిరిగి వచ్చేస్తారని మీడియా ప్రశ్నలకు ఆయన సమర్థింపు జవాబులిచ్చారు.

# న్యూయార్క్‌లో గాంధీ విగ్రహం ఆవిష్కరణ



**న్యూయార్క్, జనవరి 30:** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మ గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.శ్రీ తులసీమందిర్ వెలుపల నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్, న్యూయార్క్ చట్టసభ సభ్యురాలు జెన్నీఫర్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. కాగా, సౌత్ రిచ్‌మండ్స్ హిల్స్‌లో ఉన్న గాంధీ విగ్రహాన్ని 2022 ఆగస్టులో దుండగులు ధ్వంసం చేశారు. దీంతో ఆ స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఇందులో భాగంగా గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాజాగా ఆవిష్కరించినట్లు మేయర్ ఎరిక్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తమ నగరంలో ద్వేషానికి తావు లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

# 16 మంది లోక్‌సభ అభ్యర్థుల జాబితా ప్రకటించిన ఎస్పీ



**ఉత్తరప్రదేశ్, జనవరి 30:** రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేసే 16 మంది అభ్యర్థులను సమాజ్‌వాదీ పార్టీ మంగళవారం అధికారికంగా వెల్లడించింది.విపక్ష ఇండియా కూటమి కాంగ్రెషన కోసం 11 సీట్లు పక్కనపెడతామని ఎస్పీచీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించిన మరుసటి రోజే తమ ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది.ఎస్పీ విడుదల చేసిన 16 మంది జాబితా పరిశీలిస్తే..మెయిన్‌పురి నుంచి అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్, రవిదాస్ మెహ్రోత్రా లక్నో నుంచి,షఫీకుర్ రెహ్మాన్ బర్గ్ సంభాల్ నుంచి బరిలో నిలుస్తారు. ఎస్పీ జాబితాలో 11 మంది ఓబీసీలు ఉండగా ఒక ముస్లిం, ఒకదళిత్, ఒక ఠాకూర్, ఒక టాండన్ అభ్యర్థి ఉండగా ఖత్రి వర్గాని చెందిన అభ్యర్థికి చోటు దక్కింది. 11 ఓబీలో నలుగురు కుర్మి యాదవవు, ముగ్గురు, ఇద్దరు సఖ్యా, నిషాద్ ఒకటి, పాల్ వర్గానికి చెందిన అభ్యర్థి ఒకరు. నీతీశ్‌కుమార్ ఎన్డీయేలో చేరడం, మమతా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తాననడం ఈనేపథ్యంలో ఎస్పీ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది.

# నేను బతికున్నంతవరకూ సిఎఎ అమలు కానీయను

## బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**రాయ్‌గంజ్,(బెంగాల్), జనవరి 30:** తాను బతికుండగా బెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయనీయనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టంచేసారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి పౌరసత్వ సవరణ చట్టం అంశాన్ని విస్తృతంగాప్రచారం చేయడాన్ని మమతా ధ్వజమెత్తారు. ఉత్తర్‌దినాజ్‌పూర్ జిల్లాలోని రాయ్‌గంజ్‌లో ప్రజా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బిజెపి అవకాశ వాదంతో ఈ సిఎఎను లేవదీస్తోందని ఆమె ఆరోపించారు. ఇదంతా కేవలం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్దిపొందడానికేనని ఆమె ఆరోపించారు. రానున్న వారం రోజుల్లోనే సిఎఎను రాష్ట్రంలో అమలుచేస్తామని పార్టీ జాతీయ నాయకుడు శంతను ఠాకూర్ ప్రకటించిన నేపథ్యంలో మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. కాక్‌ద్వీప్‌లో జరిగిన కార్యక్రమంలో ఠాకూర్ మాట్లాడుతూ సిఎఎ చట్టాన్ని వారంరోజుల్లోనే బెంగాల్‌లో అమలుచేస్తామని అన్నారు.

2019లో సిఎఎ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిమేతర వలసజీవులకు భారతీయ పౌరసత్వం కల్పించే వెసులుబాటును కూడా కల్పిస్తోంది. వీరిలో హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధమతస్తులు, పార్సీలు, క్రైస్తవులు వంటి వారుంటారు. బెంగాల్ ఇతర ఈశాన్యరాష్ట్రాలకు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి 2014 డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చిన వారికి భారతీయ పౌరసత్వం కల్పించాలని ఈ చట్టంలో నిర్దేశించారు. బిఎస్ఎఫ్ ఇప్పటికే సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్నవారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తోందన్న సమాచారంతో మమతా బెనర్జీ ఇలాంటికార్డులను తీసుకోవద్దని, ఇదంతా ఎన్నార్సీ ట్రాప్ అని హెచ్చరించారు. సరిహద్దుల్లో ఇలాంటి కార్డులు అసలు అంగీకరించవద్దని, చిక్కుల్లో పడతారని మమతా హెచ్చరించారు. గతంలో సరిహద్దు జిల్లా కూచ్‌బెహార్‌లో కూడా ఇదేపరిస్థితిపై మమతా హెచ్చరికలు జారీచేసారు. టిఎంసి పరిధిలోనే ఎన్నికల్లో పోటీచేస్తామని ప్రజలంతా ఇందుకోసం సహకరించాలని కోరారు. బెంగాల్ ప్రజల హక్కులకు సమిష్టిగా పోరాడేది ఒక్క టిఎంసీ మాత్రమేనని ఆమె స్పష్టంచేసారు.

# అమెరికాలోనే హెచ్-1బి వీసా రెన్యువల్




**వాషింగ్టన్,జనవరి 30:** హెచ్-1బి వీసాదారులు అమెరికాలోనే తమవీసాలను రెన్యువల్ చేసుకునేందుకు పైలట్ ప్రోగ్రామ్ వచ్చింది.రెన్యువల్ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విదేశీ వృత్తి నిపుణులు తమ హెచ్-1బి వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌కు బైడెన్ సర్కారు ఇటీవల పచ్చజెండా ఊపింది. తాజాగా ఇది అందుబాటులోకి వచ్చింది.అమెరికా కాలమానం ప్రకారం జనవరి 29 నుంచి ఈ పైలట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 20వేల వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేయనున్నారు. తొలిదశ ఈ అవకాశాన్ని కేవలం భారతీయులు, కెనడియన్లకు మాత్రమే కల్పించారు. ఐదు వారాల పాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుంది. ప్రతివారం 4వేలు చొప్పున వీసాలను రెన్యువల్ చేయనున్నారు. 2020 జనవరి 1 నుంచి 2023 ఏప్రిల్ 1 మధ్య మిషన్ కెనడా జారీ చేసిన వీసాలు, 2021 ఫిబ్రవరి 1 నుంచి 2021 సెప్టెంబర్ 30 మధ్య మిషన్ ఇండియా జారీచేసిన వీసాలను మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు వీలు కల్పించారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలను వినియోగిస్తున్న వారిలో భారతీయులే అధికం. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది.

# రాజ్యసభకు సత్నామ్ సింగ్ సంధూ

## నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, జనవరి 30:** పంజాబ్‌కు చెందిన విద్యావేత్త, చండీఘర్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు సత్నామ్ సింగ్ సంధూ రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు తెలుపుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం నోటిఫికేషన్ విడుదలచేసింది. పంజాబ్‌కు చెందిన ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో సత్నామ్ సింగ్ సంధూ జన్మించారు. చిన్నతనంలో చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన, తనలా ఎవరూ బాధలు అనుభవించకూడదని అప్పుడే నిర్ణయించుకున్నారు. ప్రపంచస్థాయి నైపుణ్యాలతో విద్యను అందించేందుకు 2001లో మొహాలీ ప్రాంతంలో చండీఘనఖ గ్రూప్ ఆఫ్ కాలేజీలను స్థాపించారు. ఆ తర్వాత 2012లో చండీఘర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. 2023 సంవత్సరానికిగానూ క్యూఎస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఈ విశ్వవిద్యాలయం చోటు దక్కించుకుంది. ఆసియాలోనే అత్యుత్తమ ప్రైవేటు వర్సిటీగా తొలి స్థానంగా నిలిచింది. ప్రస్తుతం ఈ వర్సిటీకి ఆయన ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశంలోనే ప్రముఖ విద్యావేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న సంధూ,ధాతృత్వంలోనూ ముందుంటారు. లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆర్థికసాయం చేస్తున్నారు. రెండు ఛారిటీ సంస్థలనుకూడా నిర్వహిస్తున్నారు. విద్యా రంగంలో ఆయన సేవలను గుర్తించి కేంద్రం ఆయనకు రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సభ్యత్వం కల్పించింది.

ఈ సందర్భంగా సంధూకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలియచేశారు. 'సత్నామ్‌జీ గొప్ప విద్యావేత్త. అట్టడుగు స్థాయి ప్రజలకు సేవ చేస్తూ సామాజిక కార్యకర్తగానూ గుర్తింపు తెచ్చుకున్నారు. దేశ సమైక్యత కోసం విస్తృతంగా పనిచేస్తున్నారు. ఆయనపార్లమెంటరీ ప్రయాణం ఉత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా' అని ప్రధాని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేళ్లు జైలు!



**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు పదేళ్ల జైలు శిక్షపడింది. ఆయన సన్నిహితుడు షా మహ్మద్ ఖురేషీకి కూడా శిక్షపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు ఇటీవల నిలిపివేసింది. అయితే ఆ వెంటనే సైఫర్ కేసులో ఆయన అరెస్టయ్యారు. ప్రస్తుతం రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఈ కేసులో పాక్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గతేడాది సెప్టెంబర్‌లో ఇమ్రాన్‌ఖాన్, ఖురేషీలపై ఛార్జిషీట్ సమర్పించింది. భద్రతా సమస్యల దృష్ట్యా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ జుల్కర్నైన్ జైల్లోనే ఇటీవల విచారణ చేపట్టారు. తాజాగా వారికి పదేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అమెరికాలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం మార్చి 2022లో ఓ కీలక అంశాన్ని పాక్‌కు చేరవేసినట్లు సమాచారం. పిటిఐ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అమెరికా నుంచి ముప్పు ఉందన్నది దాని సారాంశం. అదే యేడాది ఇమ్రాన్ ప్రధానిగా దిగిపోయే ముందు నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విదేశీ కుట్రకు ఆధారం ఇదిగోనంటూ కొన్ని పత్రాలు చేతితో పట్టుకొని చూపించారు. అమెరికాలోని పాక్ ఎంబసీ నుంచి వాటిని సేకరించినట్లు చెప్పారు.

దీంతో అఫీషియల్ సీక్రెట్స్ యాక్టును ఉల్లంఘించారనే అభియోగాలతో ఆయనతో పాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమ్మద్ ఖురేషీలపై కేసు నమోదయింది. ఈకేసులోనే వీరికి తాజాగా పదేళ్ల శిక్షపడింది. ఇప్పటి వరకు 150కేసులు నమోదైనట్లు అంచనా. తాజాగా అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు పదేళ్ల శిక్ష విధించింది. పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్, ఉపాధ్యక్షుడు ఖురేషికి శిక్షపడిన విషయాన్ని ఆ పార్టీ ధ్రువీకరించింది.

# 'ఇండియా' కూటమికి షాక్ చండీఘర్ మేయర్ పదవి బిజెపిదే

**చండిఘర్, జనవరి 30:** చండీఘర్ మేయర్ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. బిజెపి అభ్యర్థి మేయర్‌గా విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విపక్ష ఇండియా కూటమికి వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు తొలిపక్షంగా భావించిన చండీఘర్ మేయర్ పోరులో ఈ కూటమి ఓటమి పాలైంది.ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మనోజ్ ఆన్కర్ విజయం సాధించారు. ఈ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ సర్దుబాటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మేయర్ పదవికీ ఆప్, డిప్యూటీ మేయర్ పదవు లకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను నిలబెట్టాయి. పంజాబ్, హరియాణా హైకోర్టు ఆదేశాల మేరకు నేడు పోలింగ్ నిర్వహించారు. భారీ భద్రత నడుమ జరిగిన ఈ ఎన్నికల్లో మేయర్ పదవి బీజేపీకి దక్కింది. అప్ అభ్యర్థి కులదీప్ కుమార్‌పై బీజేపీ నేత మనోజ్ సొన్కర్ విజయం సాధించారు.

# ఫిన్లాండ్ సమీపంలో పుతిన్ రహస్య నివాసం



## బహిర్గతం చేసిన డోసియర్ సెంటర్

**మాస్కో, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ రహస్య భవన విషయాలు లీకయ్యాయి. ఇన్వెస్టిగేటివ్ సంస్థ 'ది డోసియర్ సెంటర్' సంపాదించిన వివరాలను 'మాస్కో టైమ్స్' పత్రిక కథనంగా ప్రచురించింది. ఫిన్లాండ్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని రష్యా సరిహద్దుల్లో రిపబ్లిక్ ఆఫ్ కరేలీనాలో ఇది ఉంది. అక్కడి మర్జలహటి బే వద్ద ఉన్న ఈ సముదాయంలో మూడు అత్యాధునిక భవనాలు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో రెండు హెలిపాడ్లను కూడా నిర్మించారు. అత్యంత విలాసవంతమైన పడవలను నిలిపేలా ఏర్పాట్లు చేశారు. నాణ్యమైన గొడ్డు మాంసం కోసం అవసరమైన వ్యవస్థ ఉంది. మొత్తం చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఇది ఉన్నట్లు డ్రోన్ చిత్రీకరించిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఇంటి సమీపంలో జలపాతం కూడా ఉంది. ఈ ప్రదేశాన్ని లడోగా స్కెర్రీస్ నేషనల్ పార్క్ నుంచి అక్రమంగా దక్కించుకున్నారని డోసియర్ సెంటర్ చెబుతోంది. ఇక్కడ 24 గంటల పాటు గస్తీ కోసం కట్టుదట్టమైన భద్రతా ఏర్పాట్లున్నాయి. వీటిని తప్పించుకుని డ్రోన్‌తో ఎలా చిత్రీకరించారనేది మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఈ నిర్మాణం పుతిన్ ఆదేశాల మేరకు దాదాపు 10 యేళ్ల కిందటే మొదలైనట్లు రష్యా నాయకులు చెబుతుంటారు. రష్యా అధ్యక్షుడి విశ్రాంతి, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను చూసుకొనే వ్యాపారవేత్త యూరీ కోవల్చుక్ నెట్‌వర్క్‌లో ఈ ప్రాంతం ఓ భాగం. దీనికి సమీపంలోని హోటల్ అతడిదే. ఈ విశాలమైన నివాసానికి సమీపంలోని భవనం ప్రముఖ వ్యాపారవేత్త రోమన్ అబ్రమోవిచ్‌కు చెందినదిగా రష్యా ప్రాపర్టీ రిజిస్ట్రీ చెబుతోందని డోసియర్ సెంటర్ పేర్కొంది. ఈ ఇంటికి సమీపంలో చతురస్రాకారంలోని కట్టను రెండేళ్ల క్రితం గమనించారు. దీనిపై ఉన్న టైరు గుర్తుల ఆధారంగా అక్కడ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థను ఉంచినట్లు భావిస్తున్నారు. ఈ నివాసానికి పుతిన్ యేటా ఒకసారి వస్తుంటారని స్థానికులు చెప్పినట్లు వెల్లడించింది.

# అమెరికా అధ్యక్షుడి పన్ను సమాచారం లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు

**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఛార్లెస్ లిటిల్‌జాన్ అనే వ్యక్తిని ఈ కేసులో న్యాయస్థానం దోషిగా తేల్చింది. ది ఇంటర్నేషనల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)కు చెందిన కాంట్రాక్టులు నిర్వహించే సంస్థలో గతంలో నిందితుడు పనిచేశాడు. ఆ సమయంలో వేలాది మంది సంపన్నుల పన్ను రిటర్నుల సమాచారాన్ని తస్కరించాడు. ఇది ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటు చేసుకొంది. ఈ డేటాలో ఆయన పన్ను రిటర్నుల వివరాలు కూడా ఉన్నాయి. ఈ డిజిటల్ పత్రాలను రెండు వార్తా సంస్థలకు లీక్ చేశాడు. అనంతరం ఐఆర్ఎస్ తనకు ఇచ్చిన ల్యాప్‌టాప్ నుంచి వాటిని తొలగించి వాపస్ చేశాడు. ఈ చర్యను న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. అమెరికా దేశంపై దాడిగా దీనిని న్యాయమూర్తి అభివర్ణించారు. 'ఐఆర్ఎస్ చరిత్రలో అతిపెద్ద దోపిడీ చేసిన వ్యక్తి గురించి మేం మాట్లాడుతున్నాం. నువ్వు అమెరికా అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నావు. ఇది దేశ రాజ్యాంగంపై దాడి లాంటిది. ఇలాంటి చర్యలు మన దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం' అని అన్నారు. కేపిటల్ భవనంపై దాడులతో ఈ చర్యను న్యాయమూర్తి పోల్చారు. చట్టంలోని లోపాలను వాడుకొని పన్ను రికార్డులను అతడు అపహరించాడన్నారు. ఈ డేటాను ఐపాడ్‌లో భద్రపర్చి ఒక ప్రైవేట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడని న్యాయమూర్తి పేర్కొన్నారు. లిటిల్‌జాన్‌కు ఐదేళ్ల జైలు శిక్షను విధించారు. కోర్టు వద్ద దోషి మాట్లాడుతూ, తాను తప్పుడు నమ్మకాలతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నాడు.

# మహాత్ముని జీవితం అందరికి ఆదర్శనీయం

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



మంగళవారం మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవం' ఆయన జయంతిని. షహీద్ దినోత్సవంగా వర్ధంతిని జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలనురాజ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగాఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ విశ్వవ్యాప్తంగా శాంతి,సహనం, నిబద్దత, నిజాయితీకి నిదర్శనంగా నిలిచారన్నారు.ఆయన అనుసరించిన విధానాలు జాతీయోద్యమాన్ని బలోపేతం చేసాయన్నారు. సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పోరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు.

గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూ లన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు. గా ంధీ మార్గం నేటి తరానికి ఆదర్శనీయం కావాలన్నారు.గాంధీ ద్వారా పట్టుదల, ఆత్మనిబ్బరతను ఆలవర్చుకోవాలన్నారు. జాతీయాభిమానం మనలో వృద్ది కావాల్సి వుందన్నారు.రాష్ట్రం,దేశం సుస్థిర లక్ష్యాలను సాధించడానికి యువత గాంధీని స్ఫూర్తి దాయకంగా తీసుకోవాలన్నారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండల్లో 16న 'రథసప్తమి'

### ఏడువాహనాలపై ఊరేగనున్న మలయప్ప





**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడు కొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘ మాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభ వాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిది రోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంక టేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఫిబ్రవరి 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం,చిన్నశేషవాహనం,గరుడవా హనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం, అశ్వ వాహనం,చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, అధికారులుఏర్పాట్లపై నిమగ్నమవుతున్నారు.

# తిరుమలేశుడే అత్యంత సంపన్న దేవుడు!

## యేడాదికేడాది రెట్టింపవుతున్న హుండీ ఆదాయం

**పి.పద్మనాభమ్/తిరుమల**



అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరుడే ప్రపంచంలో అత్యంత సంపన్న వంతమైన దేవుడుగా కీర్తిగడిస్తున్నాడు. ఏడాదికేడాది స్వామివారికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించే హుండీ కానుకల ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతోంది. ఇందుకు తాజా నిదర్శనంగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రవేశపెట్టి ఆమోదించిన 2024-25 వార్షిబడ్జెట్ అంచనా 5,141.74కోట్ల రూపాయలు కావడం విశేషం. ఇందులో ప్రపంచం నలుమూలల నుండి ఇష్టదైవమ్ దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్ల రూపాయలు అంచనా వేశారు. స్వామివారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేకప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కల్యాణమండపాల అద్దెరూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో ,ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలుగా ఆదాయం చేకూరుతుంది. వివిధ బ్యాంకుల్లో నగదు,నగలు రూపంలో డిపాజిట్‌లపై వడ్డీ, హుండీ కానుకల ఆదాయంపైనే టిటిడి వార్షిక బడ్జెట్ రూపొందించడం పరిపాటిగా వస్తోంది.

2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపు స్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరింది. ఇక 2022-23 ఆర్థికసంవత్సరానికి 4,385.25 కోట్లు రూపాయల అంచనాతో వార్షిక బడ్జెట్ రూపొందించారు. ఇందులో కూడా హుండీద్వారా కానుకల రూపంలో 1,613కోట్లు ఆదాయం లభించింది. ఇలా వరుసగా 2021-22 ఏడాదికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి 2,937.82కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.ఇందులో ఆ ఏడాది హుండీ కానుకల ద్వారా 1,351 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరుతుందని గణాంకాలు రూపంలో ఆశించారు. అయితే కరోనా ప్రభావంతో టిటిడికి ప్రధాన ఆదాయవనరుగా ఉన్న శ్రీవారి హుండీ ఆదాయం కేవలం 731 కోట్ల రూపాయలు మాత్రమే లభించింది. 2020-21 బడ్జెట్ అంచనాలకు సుమారు 620కోట్ల రూపాయలు హుండీ ఆదాయం మాత్రం తగ్గిపోయింది. 2019-20 వార్షిక బడ్జెట్ రూపకల్పన అంచనాలు 3,116.25కోట్ల రూపాయలు కాగా ఊహించినదానికంటే ఆదాయం అధికంగానే చేకూరింది. 2020 మార్చి వరకు ఆర్థికసవంవత్సరంలో టిటిడి వార్షిక బడ్జెట్ ఆదాయం 3,243.18కోట్ల రూపాయలు రావడం రికార్డుసృష్టించింది.ఇలా వరుసగా గత నాలుగేళ్ళ వార్షిక బడ్జెట్‌లో అంతకంతకూ శ్రీవారి ఆదాయం గణనీయంగా రెట్టింపవుతూ వస్తోంది. గత రెండేళ్ళకాలంగా హుండీ ఆదాయం ప్రతినెలా సరాసరి 120కోట్ల రూపాయలకుపైగానే చేకూరుతోంది. గత రెండేళ్ళుగా టిటిడి అధికారులు కూడా అదనంగా ఆదాయమార్గాలు అన్వేషించి వినూత్నంగా శ్రీవారి నిత్యకైంకర్యాలకు ,సేవలకు వినియోగించిన పుష్పాలతో అగరబత్తీలు తయారుచేసి విక్రయాలు చేయడం, డ్రైఫ్లవర్స్‌తో వివిధ రకాల దేవుని ఫోటోఫ్రేమ్‌లు, కీచైన్లు, వంటివి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గోవుల నుంచి వచ్చే పంచగవ్యాలతో పలు రకాల గృహోపకర వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు మార్కెట్లోకి తీసుకువచ్చి ఆదాయం సముపార్జన దిశగా కూడా కొత్త పుంతలు తొక్కింది.

# ఫిబ్రవరి 3నుండి సనాతన థార్మిక సదస్సు

## హాజరుకానున్న 57మంది పీఠాధిపతులు, మఠాధిపతులు



**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఫిబ్రవరి 3నుండి 5వతేదీ వరకు తిరుమల ఆస్థానమండపంలో నిర్వహించే ధార్మిక సదస్సు ఏర్పాట్లు చక్కగా ఉండాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సద స్సుకు దేశం నలుమూలల నుండి విచ్చేయనున్న 57మందిపైగా పీఠాధిపతులు, మఠాధిపతులకు అసౌకర్యం కలగకుండా, చిన్నపాటి లోటులేకుండా సౌకర్యాలు కల్పించాలని నిర్దేశించారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలపై మంగళవారం టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీవేదవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, అన్న మాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివ సుబ్రమణ్యఅవధానితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. తిరుమల ఆస్థానమండపాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని, సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.విచ్చేసే ప్రముఖులకు, పీఠాధిపతులు,మఠాధిపతులకు రవాణా సౌకర్యం, వసతి,దర్శనంఅధికారులుదగ్గరుండి చూడాలన్నారు.

# చంద్రబాబు కుట్రలు ఫలించవు : వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్రలో సిద్దం సభకు ఊహించని రెస్పాన్స్ వచ్చిందని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం అయిన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మరో మూడు సభలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఏలూరు,అనంతపురంతో పాటు నెల్లూరు లేదా ఒంగోలులో ఇంకోసభ ఉంటుందన్నారు. సీఎంజగన్ కార్యకర్తలను స్వయంగా కలిసి ఎన్నికల సిద్దం చేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ అనేది సీఎం జగన్‌కి రెండు కళ్ల లాంటివి. గడిచిన ఐదేళ్లలో మా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు. చంద్రబాబు విజన్ కేవలం తన వారిని అభివృద్ధి చేసుకోవటమేఅంటూ వైవీ దుయ్యబట్టారు. అమరావతి అభివృద్ధి తప్ప రాష్ట్ర ప్రజలతో సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. కచ్చితంగా మూడు రాజ్యసభ సీట్లను కైవసం చేసుకుంటాం. చంద్రబాబు చేసే కుట్రలుఫలించవు. మా ఎమ్మెల్యేలంతా మావైపే ఉన్నారు. అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి



**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో డిజిటల్ క్లాస్ రూమ్ థీమ్‌తో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా తీర్చిదిద్దిన శకటం పలువురిని ఆకట్టుకుందని తెలిపింది. దేశంలోని 28 రాష్ట్రాల శకటాలు పరేడ్‌లో పాల్గొనగా పీపుల్స్ ఛాయిస్ విభాగంలో రాష్ట్ర విద్యాశాఖ శకటానికి ఈ అవార్డు లభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. పీపుల్స్ ఛాయిస్ విభాగంలోలో ప్రధమ, ద్వితీయ బహుమతులు వరుసగా గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వచ్చినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు, వినూత్న పథకాలను తీసుకు రావడం, ప్రభుత్వబడుల్లో చదివే విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యాబోధన అందించేలా చేస్తున్న ప్రయత్నాలు డిజిటల్ బోధనలో భాగంగా 62 వలే ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్‌స స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయడం, ఇంగ్లీష్ ల్యాబ్‌లు, బైలింగువల్ టెక్స్ బుక్స్ ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, టోఫెల్(ప్రైమరీ జూనియర్ సీనియర్) సర్టిఫికేషన్ సీబీఎస్ఈ ఐబీ తో సిలబస్ అనుసంధానం, 8వ తరగతి విద్యార్థులు, బోధించే ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేయడం, మనబడి నాడు-నేడు తో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వం స్కూళ్లను తీర్చిదిద్దడం వంటి అంశాలు ఆహుతులను విపరీతంగా ఆకట్టు కున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇవే గాక విద్యా రంగంలో జగనన్న అమ్మఒడి, జగనన్న, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన, 3వ తరగతి నుండే సబ్జెక్ట టీచర్ కాన్సెప్ట్ వంటి విభిన్నమైన విద్యా కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా మారాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. చదువులే పిల్లలకు తాము ఇవ్వగలిగిన ఏకైక ఆస్తి అని విశ్వసించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందుకను గుణంగా కేవలం. విద్యారంగ సంస్కరణలపై మాత్రమే ఈ 56 నెలల్లో రూ.73,417 కోట్లు ఖర్చు స్థాయిలో తృతీయ బహుమతి రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రహదారి ప్రమాదాల క్లెయిమ్‌లపై వర్కుషాపు

## ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ ఎవి శేషసాయి



లీగల్ పెరస్పక్టివ్ బెస్టు ప్రాక్టీసెస్ జరిగిన సదస్సులో జస్టిస్ ఎవి శేషసాయి

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** రహదారి ప్రమాదాల క్లెయిమ్‌లు పరిష్కారంలో లీగల్ పెరస్పెక్టివ్ మరియు బెస్ట్ ప్రాక్టీసులకు సంబంధించి సుప్రీం కోర్టు గోహార్ మహ్మద్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఇతరుల విషయంలో ఇచ్చిన తీర్పుపై స్టేకు హోల్డర్లకు అవగాహన కల్పించేందుకు మంగళవారం కరకట్ట రోడ్డులో మంతెన సత్యనారాయణ ఆశ్రమాన్ని ఆనుకుని గల చిగురు చిల్డ్రన్స్ విలేజ్ లో ఏర్పాటు చేసిన వర్కుషాపును ఎపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మరియు వర్కు షాపును జ్యోతి ప్రజ్వలనం గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ వివిధ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివిధ క్లెయిమ్‌లను సకాలంలో ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై సుప్రీమ్ కోర్టు స్పష్టమైన తీర్పును ఇచ్చిందని దీనిపై సంబంధిత స్టేకు హోల్డర్లు పూర్తిగా అవగాహన పెంపుదించు కోవాల్సిన ఆవశ్యత ఉందని జస్టిస్ శేషసాయి పేర్కొన్నారు. ఇక్కడ ఈవర్కు షాపును నిర్వహించేందుకు చిగురు చిల్డ్రన్స్ విలేజిని ఎంపిక చేసి వర్కు షాపులో రిసోర్సు పర్సన్లుగా ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం బబిత, ఎపి జూడీషియల్ ఎకాడమీ డైరెక్టర్ ఎ హరి హరనాథ శర్మ తదితరులు పాల్గొనడం ఆనందదాయకమని జస్టిస్ శేషసాయి పేర్కొన్నారు. అంతకు ముందు చిగురు చిల్డన్స్ విలేజ్ లోని చిన్నారులకు జస్టిస్ శేషసాయి చాక్లెట్లను పంపిణి చేశారు. ఈ వర్కుషాపు ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాల క్లెయిమ్‌లకు సంబంధించి సుప్రీం కోర్టు గోహార్ మహమ్మద్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరియు ఇతరులపై జారీ చేసిన ఆదేశాలలోని మార్గదర్శకాలపై పోలీస్ రోడ్డు రవాణా సంస్థ వివిధ బీమా కంపెనీలు జిల్లా కోర్టుల్లోని పరిపాలనాధికారులకు అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం టెక్నికల్ సెషన్‌లో ఇందుకు సంబంధించిన అంశాలపై పలువురు రిసోర్సు పర్శన్లు అవగాహన కల్పించడం జరిగింది. ఈ వర్కుషాపులో ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం బబిత ఎపి, జూడీషియల్ ఎకాడమీ డైరెక్టర్ ఎ హరి హరనాథ శర్మ ఎన్‌ఐసిఇ థార్ ప్రాజెక్టు అధికారి రత్న ప్రకాశ్ బజాజ్ అలయెన్స్ జనరల్ ఇన్సూరెన్‌స కంపెనీ పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పోలీస్, రావాణా శాఖల అధికారులు, జిల్లా కోర్టుల పరిపాలనాధికారులు, వివిధ భీమా కంపెనీల ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సిఎం



## వైఎస్సార్సీకి మిగిలింది 71 రోజులే!

## ప్రభుత్వంపై 15,046 కోర్టు ధిక్కరణ కేసులు, 30వేల రిట్ పిటిషన్లపై ఏం సమాధానం చెబుతారు?

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజం

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్‌రెడ్డి ప్రజాధనంతో తన దురుద్దేశాలు, రాజకీయ కక్షసాధింపులు నెరవేర్చుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. పలు సందర్భాల్లో న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని తెలిపారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలన్న దురుద్దేశ్యంతోనే జగన్ ప్రభుత్వం ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులోఆయన బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. ఒకే కేసులో ముద్దాయిలైన ఇద్దరిలో న్యాయస్థానంలో ఒకరికి లభించిన మినహాయింపు, మరో వ్యకికి లభిస్తుందనే చిన్న విషయం ఈ ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. తమ అధినేత చంద్రబాబుపై పెట్టినకేసులు, చేసిన ఆరోపణల్లో ఒక్కదాన్నైనా జగన్ నిరూపించగలిగారా? అని నిలదీశారు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ప్రభుత్వం ముద్దాయిగా పేర్కొన్న మాజీ మంత్రి నారాయణకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుని ఆశ్రయిస్తే, ఆ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. మరలా ప్రభుత్వం తాజాగా చంద్రబాబునాయుడి ముందస్తు బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిందన్నారు. కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును తన కక్షసాధింపుల కోసం న్యాయస్థానాల్లో దుర్వినియోగం చేయటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. తనకు ఉన్న అధికారం, డబ్బుతో జగన్‌రెడ్డి సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలనే కాకుండా, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అన్నివర్గాల్లోని ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపడం మరో రకమైన దుర్మార్గమన్నారు. ఈ నాలుగున్నరేళ్లలోజగన్‌రెడ్డి ప్రభుత్వంపై 15,046 కోర్టు ధిక్కరణ కేసులు నమోదైతే, 30వేల రిట్‌పిటిషన్లు వేయబడ్డాయన్నారు. వీటన్నింటికీ జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతా రని నిలదీశారు. చంద్రబాబును అన్యాయంగా 53 రోజులు జైల్లో బంధించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయటానికి జగన్‌రెడ్డి తన పదవిని, అధికారాన్ని వాడుకున్నారని ధ్వజమెత్తారు.

# ఎన్‌ఆర్ఐ యశస్వికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌ఆర్ఐ యశస్వికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది.తనపై సీఐడీ ఇచ్చిన లుక్ ఔట్ నోటీసును ఎత్తి వేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. పిటిషనర్‌ను సీఐడీ ఇప్పటికే అరెస్ట్‌చేసి 41ఏ నోటీసు ఇచ్చిన తరువాత లుక్‌ఔట్ నోటీసు కొనసాగించడం ఆర్టికల్ 21కి విరుద్దమని పేర్కొన్నారు. ఈ నోటీసు కారణంగా విదేశాలకు వెళ్లాలంటే పిటిషనర్ ఇబ్బందులుంటాయని, కొట్టి వేయాలని కోర్టును కోరారు. వాదనలు విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం సీఐడీ జారీ చేసిన లుక్‌ఔట్ నోటీసును రద్దు చేస్తూ బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్‌ఆర్ఐ యశస్వికి విదేశాలకు వెళ్లేందుకు అవకాశం లభించినట్లయింది.

# 'నిజం గెలవాలి' పర్యటనలో భువనేశ్వరి






మంగళవారం చెరుకుపల్లి గ్రామంలో కోట వెంకటేశ్వరరావు కుటుంబానికి చిననందిపాడు గ్రామంలో సింగారావు కుటుంబానికి 3లక్షల ఆర్థికసాయం అందించిన భువనేశ్వరి. చిత్రంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తదితరులు

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. గ్రామంలోని కోట వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 10న వెంకటేశ్వరరావు(60) మృతిచెందారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.3లక్షల ఆర్థికసాయం చెక్కును అందించి ధైర్యంచెప్పారు. కార్యక్రమంలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, స్థానిక తెదేపా నాయకులు, పలువురు కార్యకర్తలు, ప్రముఖులు ఉన్నారు.

పర్చూరు:పర్చూరు మండలం చిననందిపాడు గ్రామంలో మువ్వ సింగారావు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. గత ఏడాది అక్టోబర్ 5న సింగారావు(52) గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు సింగారావు చిత్రపటానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సింగారావు కుటుంబ సభ్యులను ఓదార్చి 3 లక్షల ఆర్థిక సాయం చెక్కును భువనేశ్వరి అందించారు.

### గన్నవరం విమానాశ్రయంలో భువనేశ్వరికి ఘనస్వాగతం

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో పార్టీనేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పెద్దఎత్తున తెలుగు మహిళ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సమస్యల సాధనకు సర్పంచ్‌ల దీక్ష

## డిమాండ్ల పరిష్కారానికి రాజీలేని ఉద్యమాలు

### తిరుపతిలో సర్పంచ్‌ల నిరసన

**తిరుపతి,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని, వారికి వచ్చే నిధులు విధులు ప్రభుత్వం నిర్వీర్యం చేసి పక్కదారిపట్టించిందని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు కనీసం పారిశుధ్యం,తాగునీరు కోసం రోడ్డెక్కే పరిస్థితి వచ్చిం దన్నారు. సర్పంచ్‌ల 16 డిమాండ్ల సాధనకోసం రాజ్యాంగబద్దంగా, చట్టబద్దంగా స్థానిక సంస్థలకు రావలసిన నిధులు గురించి ప్రభుత్వానికి మొరపెట్టినా వినిపించుకోవడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ,సర్పంచ్‌ల అధికారాలు, విధులు, నిధులు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 16డిమాండ్లపై తిరుపతిలో మంగళవారం ఉదయం రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్య క్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాష్ట్ర కార్యదర్శి చింతా కిరణ్‌యాదవ్, సభ్యులు ఎ.రెడ్డిరాము, మహేశ్, శివకుమార్, లక్ష్మీప్రసన్న, శశికళ, రమణ, లక్ష్మీదేవి, రెడ్డప్పనాయుడు, జనార్ధన్‌గౌడ్ తదితరులు నిరాహారదీక్ష చేపట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు డిమాండ్ల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు.



మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం

## మహాత్ముని వర్ధంతి సందర్భంగా సిఎం జగన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాత్మాగాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యానికి నిజమైన అర్ధాన్నిచ్చే రీతిలో రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులలైనా శాంతియుతంగా,సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారన్నారు.ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు.మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలనా న్నరు.గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్ధ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ట్విటరు ద్వారా జాతిపితకు నివాళిని అర్పించారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలు, గ్రామ గ్రామానికి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.గాంధీ స్పూర్తితో గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. 1.50 లక్షల గిరిజనులకు 3.12 లక్షల ఎకరాల భూమి పంపిణీ, రైతుభరోసా కింద పెట్టుబడిసాయం అందిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు భూమితో పాటు రైతుభరోసా క్రింద సాయం అందిస్తామన్నారు. పట్టాలు పొందిన గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంటలు పండించుకునేందుకు గిరిజనులకు ఆర్ధిక సహాయం అందిస్తామన్నారు. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు.సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఐటిశాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్,ఎంపి విజయసాయిరెడ్డి, టిటిడి పూర్వపు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంకా మార్పులు, చేర్పులు

>> చేసినట్లు సమాచారం.ఇప్పటి వరకు వైకాంగ్రెస్ పార్టీ నాలుగు జాబితాలను విడుదల చేసింది.ఇందులో 68 అసెంబ్లీ,లోక్‌సభ స్ధానాల్లో మార్పులుచేసారు.ఇదో జాబితాలో 15 నియోజకవర్గాల్లో మార్పులు ఉంటాయనే ప్రచారం కొనసాగుతుంది.అందులో భాగంగానే మార్పులు చేర్పులు జరిగే స్దానాలకు సంబందించిన సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు,ఆ స్దానంలో ఎవరిని బరిలోకి దింపితే బాగుంటుందనే దిశలోను సీఎం జగన్ దృష్టి పెట్టారంటున్నారు. టిడిపి టచ్‌లోకి వెళ్లినట్లు చెబుతున్న తిరుపతి జిల్లా సత్యవేడు(ఎస్సీ) నియోజకవర్గానికి చెందిన ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం విషయంలోను సీఎం జగన్ దృష్టి పెట్టారంటున్నారు.వైకాంగ్రెస్ అయిదవ జాబితాలో 16మంది వరకు ఇన్‌చార్జీల మార్పు ఉంటుందంటున్నారు.ఈ జాబితా ఒక్కటి,రెండు రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది.

# టిడిపి నేతలకు విముక్తి

>> మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, బుగ్గయ్యచౌదరి, బివి వెంకటరాముడు, తలారి ఆదినారాయణ, ప్రకాస్‌నాయుడు, స్వామిదాస్ కృష్ణకుమార్, సరిపూటి రమణ, మణికంఠబాబు, వెంకటప్ప, మరూర్ గోపాల్, సద్దల చెన్నప్ప, కూచి హరి, అశోక నగర్ నారాయణస్వామి, గోనిపట్ల శీన, ఎల్లుట్ల వెంకటస్వామి, గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రస్తుతం వైసీపీ నాయకులు నదీం, మహాలక్ష్మి శ్రీనివాస్, బిజేపి నేత మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ విజయవాడలోని ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో సాగింది. చాలా సార్లు నేతలు వాయిదాలకు కూడా హాజరయ్యారు. చాలా రోజులపాటు విచారణ అనంతరం, కేసును కొట్టివేస్తున్నట్లు కోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై మాజీ మంత్రి పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, బికె.పార్థసారధి ఇతర ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ రోజు మేము రాష్ట్రం ఐక్యంగా ఉండాలని పోరాడినట్టు వారు తెలిపారు. ఆరోజు కేసులకు వెనుకాడకుండా ప్రజల పక్షాన రాష్ట్ర ఐక్యత కోసం అనేక కార్యక్రమాలు చేశామని, అందులో భాగంగానే తమపై కేసులు నమోదయ్యాయని అన్నారు. కోర్టు ఈ కేసులు కొట్టివేయడం సంతోషంగా ఉందని వారు అన్నారు.

# షర్మిల కాంగ్రెస్ పగ్గాలు

>> పర్యటించడం జరిగిందని ఆమె పర్యటనలు విజయవంతం కావడంతో అధికార ప్రభుత్వానికి చెమటలు పట్టడం జరిగిందని దీనిని జీర్ణించుకోలేక ఆమెపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి పూనుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోవడానికి ముందు కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయాలని చెప్పడం జరిగిందని దీంతో అతని ఆశయ సాధన కోసమే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ లక్ష్యం నెరవేర్చడానికి పని కట్టుకుని పని చేస్తుందని పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి షర్మిలారెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నాడని వీటిని ప్రజలు తిప్పికొడతారని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్ఆర్‌సిపి రెండు జాతీయ జనతా పార్టీకి బానిసలు తలొగ్గి ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు సంబంధించిన నల్ల చట్టాలను పార్లమెంట్‌లో భారతీయ జనతాపార్టీ తీసుకొని వస్తే పార్లమెంట్‌లో ఓట్లు వేసి మద్దతు తెలిపిన వారు రాష్ట్రంలో వచ్చేటప్పటికీ ప్రజలకు తప్పుడు సమాచారం అందజేసి రైతులకు మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజల నుంచి గురించి ఆలోచించడం లేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాల గురించి మాట్లాడటం సరికాదన్నారు. షర్మిల పర్యటన సభల్లో ఆమె ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా ఇతరులచేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆమె వ్యక్తిగతం గురించి మాట్లాడించడం సమంజసం కాదన్నారు. ఇది కట్టడి చేయవలసిన బాధ్యత అన్నగా ముఖ్యమంత్రిగా అతని బాధ్యత అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని ఎదుర్కొని మడకశిరలో కాంగ్రెస్ అభ్యర్థి కె.సుధాకర్‌ను గెలిపించుకోవడంతోపాటు ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగురవేసి అసెంబ్లీలో అడుగు పెట్టడం జరుగుతుందని ఆయన బల్ల గుద్ది పేర్కొనడం జరిగింది.

# సస్పెన్షన్ రద్దు

>> నిర్వహించారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ మొత్తం 146 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు వేసారని, వీరిలో 14 మందిపై విధించిన సస్పెన్షన్‌పట్ల ఆయా సభల హక్కుల కమిటీలు వీరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని సిఫారసుచేసినట్లు కేంద్ర మంత్రిప్రకటించారు. అందువల్ల వీరిపై విధించిన సస్పెన్షన్‌ను సభలు రద్దుచేస్తున్నట్లు తెలిపారు. 132 మంది ఎంపిలపై విధించిన సస్పెన్షన్ కేవలం ఆనాటి శీతాకాల సమావేశాలుముగిసేంతవరకూ మాత్రమే అమలులో ఉంది. ఈదృష్ట్యా వారందరు కూడా బడ్జెట్ సమావేశాలకు వచ్చేవీలు కలుగుతోంది. ప్లకార్డులు ప్రదర్శించి పదేపదే సభాకార్యక్రమాలకు అడ్డుతగిలి నిబంధనలు ఉల్లంఘించారన్న నేపథ్యంలో వారిపై సస్పెన్షన్ వేటువేసారు. మొత్తం 146 మందిలో వందమందిసభ్యులు లోక్‌సభలో ఉండగా మిగిలిన 46 మంది రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. ఆనాడు 132 మందిని మాత్రం శీతాకాలం సమావేశాలు ముగిసేంతవరకూ అంటే గత ఏడాది డిసెంబరు 21వరకూ మాత్రమే సస్పెన్షన్ అమలవుతుంది. మిగిలిన 14మందిని హక్కుల కమిటీలకు నివేదించడంతో వారిపై ఉన్న క్రమశిక్షణ వేటును తొలగించాలని కమిటీ సిఫారసులుచేసింది.

## 'క్రీడల్లో అత్యున్నత స్థానమే లక్ష్యం'

>> క్లాస్‌లు నిర్వహి స్తున్నారని, ప్రత్యేకంగా కొన్ని రాష్ట్రాల్లో క్రీడా యూనివర్సిటీలు సైతం ఏర్పాటు చేశారన్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ క్రీడా సముదాయంలో రూ. 8.50కోట్లతో స్విమ్మింగ్ పూల్,స్కేటింగ్ రింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ జిమ్‌తో పాటుక్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.క్రీడా సముదాయం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి,ఎంటిఎంసి అధికారులు,ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినందుకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత అనుగుణంగానే ప్రపంచం లోని చాలా దేశాలు క్రీడల్లో అత్యున్నత స్థాయికి చేరాయన్నారు. దేశంలో గతంలో నిర్వహించిన ఏషియన్ గేమ్స్ తరహాలోనే రాబోయే రోజుల్లో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించారన్నారు. దీనిలో భాగంగానే ప్రపంచ వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనే ఒలింపిక్స్‌లో రాష్ట్రానికి సంబంధించిన క్రీడాకారులను అత్యున్నత స్థానంలో నిలిపే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రీడా సముదాయాలు ఏర్పాటుచేసి క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నారన్నారు. ఇందులో ఖచ్చితంగా విజయం సాధిస్తా

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 354246
2nd Prize Rs.7000/- 81684
3rd Prize Rs.3500/-
04089 09396 10624 11896 15554
25758 79927 86181 92667 95679
4th Prize Rs.200/-
0512 1708 1897 3196 4876 6550 6714
6736 9058 9756
5th Prize Rs.100/-
0029 1298 1764 3609 3973 4155 4882
7097 7307 8301
6th Prize Rs.50/-
0004 1612 3033 4630 6422 7542 9331
0021 1646 3085 4837 6520 7572 9383
0087 1699 3113 4969 6563 7647 9513
0673 1749 3149 5023 6599 7838 9527
0715 1947 3405 5544 6630 7858 9569
0719 1950 3494 5579 6640 8099 9838
0752 2157 3522 5861 6706 8171 9870
0892 2273 3613 5956 6749 8239 9886
0984 2449 4042 5977 6769 8382 9944
1054 2471 4326 6001 7011 8766 9951
1130 2670 4397 6012 7287 8822
1254 2672 4520 6110 7289 8834
1281 2690 4546 6251 7317 8938
1387 2844 4578 6258 7507 9237
1406 2972 4598 6374 7508 9289

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 465732
2nd Prize Rs.7000/- 49330
3rd Prize Rs.3500/-
09580 14189 29511 36258 42442
46273 59428 75735 77219 95770
4th Prize Rs.200/-
1756 1913 2346 2747 3847 4482 4538
5075 6469 8786
5th Prize Rs.100/-
1397 1539 3766 4080 4163 4740 5733
7294 8687 8758
6th Prize Rs.50/-
0034 0756 2314 3827 5530 6808 8902
0049 0764 2396 3997 5586 6853 9300
0057 0811 2409 4120 5688 6964 9555
0121 0836 2814 4123 5789 7055 9586
0230 0998 2818 4204 5854 7187 9624
0243 1147 2909 4218 5954 7261 9641
0279 1307 2984 4321 6289 7455 9730
0304 1342 3111 4491 6324 7502 9765
0395 1357 3294 4591 6328 7661 9788
0478 1521 3298 4947 6358 7765 9882
0511 1866 3327 5012 6463 8076
0512 1874 3421 5410 6515 8227
0549 2030 3430 5499 6534 8508
0648 2051 3517 5505 6668 8833
0721 2228 3681 5529 6716 8840

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 163641
2nd Prize Rs.7000/- 81387
3rd Prize Rs.3500/-
04617 09252 14170 14515 37340
47022 60547 62247 64831 65772
4th Prize Rs.200/-
0268 0832 0963 2224 3284 3434 5424
5720 9036 9903
5th Prize Rs.100/-
0102 1573 2363 3220 4129 5466 7993
9313 9540 9988
6th Prize Rs.50/-
0049 0996 2690 3657 6028 7297 9449
0056 1106 2738 3733 6119 7343 9531
0103 1390 2748 3933 6148 7609 9605
0279 1883 2824 4049 6173 7713 9616
0306 2019 2909 4177 6208 7783 9690
0407 2043 2935 4288 6222 7896 9710
0434 2131 2989 4534 6273 7944 9815
0480 2137 3125 4640 6309 8265 9962
0550 2193 3174 5197 6554 8360 9966
0681 2197 3188 5271 6609 8615 9982
0704 2241 3421 5288 6698 8622
0868 2368 3476 5364 6710 8954
0910 2389 3483 5410 6758 9221
0952 2494 3587 5520 6806 9267
0977 2535 3614 6001 7015 9436

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 253199
2nd Prize Rs.7000/- 85546
3rd Prize Rs.3500/-
05285 08262 14444 25543 26143
45162 62832 75859 98074 99115
4th Prize Rs.200/-
3504 4025 4737 4900 6184 6390 6577
7131 8669 9782
5th Prize Rs.100/-
0329 1345 2092 3107 4945 5962 6331
6409 7088 9851
6th Prize Rs.50/-
0417 1880 3425 5039 6531 7764 9393
0536 1895 3476 5131 6580 7980 9409
0559 1902 3618 5139 6581 8010 9562
0605 1955 3681 5558 6602 8060 9623
0644 2039 4044 5669 6633 8208 9662
0672 2098 4170 5722 6976 8244 9679
0844 2127 4333 5936 6977 8251 9689
0960 2491 4371 5975 7007 8284 9747
1040 2520 4458 5986 7090 8587 9929
1104 2562 4510 6032 7327 9106 9986
1270 2732 4579 6041 7385 9127
1325 2754 4834 6104 7395 9132
1389 3048 4850 6238 7592 9134
1591 3092 4883 6425 7627 9280
1643 3385 4987 6440 7652 9362

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 527280
2nd Prize Rs.7000/- 27555
3rd Prize Rs.3500/-
03404 04095 13251 23949 31926
63532 66678 74886 93854 99299
4th Prize Rs.200/-
0372 1290 1994 2604 2697 4098 4906
6335 6379 7773
5th Prize Rs.100/-
0824 1168 2816 3140 3534 4241 4369
7553 8808 8875
6th Prize Rs.50/-
0126 1199 2448 3662 5159 6411 8810
0186 1230 2469 3713 5222 6547 9064
0385 1280 2804 3727 5260 6778 9081
0426 1319 2871 4223 5518 6842 9143
0519 1513 2955 4316 5532 6921 9205
0553 1658 2967 4371 5572 6935 9248
0626 1663 3114 4373 5678 6986 9266
0631 1680 3151 4389 5869 7184 9505
0716 1768 3190 4413 5899 7564 9806
0745 2053 3272 4507 5907 7857 9996
0755 2150 3312 4533 5958 8019
0871 2225 3337 4601 6024 8024
0919 2283 3408 4866 6041 8293
1027 2350 3533 5029 6090 8328
1030 2354 3577 5073 6095 8630

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 795323
2nd Prize Rs.7000/- 51504
3rd Prize Rs.3500/-
05714 18617 39384 46088 60897
66508 76931 86578 94490 99304
4th Prize Rs.200/-
0114 0235 2276 3598 5664 7125 7759
7852 8743 9273
5th Prize Rs.100/-
1048 1062 1177 1615 3041 4532 5326
5570 6211 8688
6th Prize Rs.50/-
0156 1382 3612 4802 6182 7924 9349
0195 1514 3678 4880 6216 7991 9477
0197 1581 3729 5141 6225 8060 9676
0262 1656 3787 5295 6270 8141 9738
0455 1843 3825 5310 6306 8171 9746
0536 2009 3918 5581 6614 8181 9792
0573 2028 4096 5785 6621 8605 9838
0601 2069 4348 5795 6902 8676 9940
0671 2390 4386 5823 7046 8696 9954
0682 2422 4413 5827 7138 8717 9984
0805 2469 4552 5870 7256 8744
0959 2572 4560 5945 7465 8895
1053 2639 4657 5982 7494 9038
1169 2766 4667 6039 7770 9083
1303 3145 4750 6085 7881 9344

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 661284
2nd Prize Rs.7000/- 36049
3rd Prize Rs.3500/-
02678 09786 36674 49102 74460
74688 84600 88839 96927 99488
4th Prize Rs.200/-
0028 3655 3684 4164 4715 5243 7105
7199 8303 8390
5th Prize Rs.100/-
0580 1394 2429 4895 5322 5786 6243
6547 8874 9595
6th Prize Rs.50/-
0022 1377 2551 4917 6736 7640 8427
0281 1383 2567 5173 6767 7691 8464
0336 1406 2803 5479 6891 7730 8647
0614 1425 3020 5491 6905 7767 8815
0797 1460 3070 5648 6910 7795 8866
0799 1597 3123 5698 6949 7841 9445
0821 1632 3438 5752 6953 7864 9736
0874 1765 3763 6007 7178 7873 9771
0992 1988 4220 6048 7187 7918 9906
1049 2197 4246 6120 7240 8004 9909
1075 2237 4381 6286 7361 8043
1093 2286 4392 6348 7364 8220
1106 2450 4451 6586 7581 8248
1213 2458 4483 6602 7606 8406
1345 2531 4634 6699 7623 8414

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 984529
2nd Prize Rs.7000/- 97335
3rd Prize Rs.3500/-
16294 18610 36797 39082 40702
51414 55246 56639 67693 68826
4th Prize Rs.200/-
0304 2688 3264 3372 3618 4152 6374
7356 8473 9278
5th Prize Rs.100/-
0970 1109 2547 3548 3726 5456 5673
5718 5926 8444
6th Prize Rs.50/-
0061 1277 2769 4680 6230 7234 8953
0228 1443 2841 4711 6241 7235 8980
0276 1614 2856 5058 6249 7284 9020
0279 1637 2904 5133 6365 7451 9246
0461 1685 3048 5261 6368 7487 9248
0531 1829 3657 5284 6428 7500 9292
0571 2128 3758 5397 6462 7548 9316
0648 2272 3869 5535 6583 7618 9646
0661 2314 3952 5766 6682 7634 9700
0789 2412 4073 5790 6716 7843 9975
0903 2426 4149 6025 6799 8261
1098 2474 4184 6128 6805 8342
1099 2516 4187 6130 7015 8582
1199 2543 4349 6197 7108 8916
1234 2698 4570 6219 7151 8929

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 825485
2nd Prize Rs.7000/- 52721
3rd Prize Rs.3500/-
06382 06705 10002 12127 12403
20158 31618 39015 84788 90791
4th Prize Rs.200/-
0338 1175 2678 3151 3816 5343 6357
6819 8125 9277
5th Prize Rs.100/-
0233 0432 1530 4132 6647 7099 7808
8593 8948 9100
6th Prize Rs.50/-
0026 1516 2860 4144 5725 7264 9195
0530 1688 3172 4171 5738 7278 9435
0544 1766 3224 4200 5845 7318 9477
0739 2057 3240 4226 5893 7526 9596
0748 2082 3281 4229 5943 7788 9642
0795 2088 3315 4562 5972 7890 9644
0857 2141 3341 4592 6046 7933 9698
0862 2161 3377 4687 6196 7950 9759
0915 2324 3684 4714 6520 8396 9776
1024 2329 3820 4834 6889 8580 9808
1078 2367 3838 4963 6905 8684
1338 2459 3938 5015 7032 8721
1445 2475 3969 5191 7094 8800
1446 2529 3990 5555 7168 9135
1486 2779 4071 5652 7179 9139

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 842757
2nd Prize Rs.7000/- 67260
3rd Prize Rs.3500/-
01865 02291 18627 31213 39038
64268 83796 88128 88982 95413
4th Prize Rs.200/-
0091 1834 2032 2261 2535 5160 5274
7562 8995 9218
5th Prize Rs.100/-
1690 3165 3598 3649 4452 7550 7665
8689 8810 8945
6th Prize Rs.50/-
0004 1411 2858 4142 5352 7701 8930
0016 1437 2906 4271 5367 7704 8931
0095 1541 2934 4273 5384 7757 9343
0151 1599 2936 4455 5571 7961 9483
0273 1651 3118 4661 5787 8086 9524
0313 1652 3161 4693 5914 8132 9619
0547 1801 3231 4766 6072 8142 9743
0657 1923 3260 4874 6254 8232 9762
0672 1938 3376 4948 6564 8282 9808
0778 1951 3410 4976 6748 8310 9994
0812 1973 3474 5092 7030 8556
0827 2102 3575 5119 7052 8786
0867 2151 3636 5128 7055 8821
1011 2708 3645 5153 7253 8884
1327 2831 3791 5298 7276 8915

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 728815
2nd Prize Rs.7000/- 63936
3rd Prize Rs.3500/-
17473 28245 39745 41625 52639
52913 63500 74561 85905 96524
4th Prize Rs.200/-
1878 2151 2311 2843 3762 5081 5115
6810 8949 9480
5th Prize Rs.100/-
0184 1429 5338 6288 6757 7053 7704
9215 9711 9937
6th Prize Rs.50/-
0001 1285 2378 4026 5921 7592 8951
0167 1440 2598 4090 5981 7682 9094
0303 1488 2644 4173 6016 7895 9199
0313 1517 2650 4267 6144 8068 9201
0386 1620 2745 4312 6536 8154 9305
0443 1687 3018 4496 6635 8162 9583
0451 1698 3183 4697 6822 8199 9691
0453 1713 3361 4813 6893 8213 9785
0513 1717 3593 4877 6944 8244 9877
0531 1784 3601 4882 7018 8307 9882
0725 1859 3602 5166 7486 8375
0769 1927 3605 5267 7529 8487
0902 2056 3717 5500 7545 8496
0968 2152 3932 5607 7552 8594
1206 2330 4019 5831 7580 8917

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 173424
2nd Prize Rs.7000/- 51825
3rd Prize Rs.3500/-
16109 27729 38710 49421 51455
62753 73236 73661 84600 95553
4th Prize Rs.200/-
0482 0909 1433 1880 2498 3873 4962
6418 8318 9441
5th Prize Rs.100/-
0865 0985 4031 4852 5438 5904 5934
7564 7947 9507
6th Prize Rs.50/-
0010 2187 3322 4900 6333 7076 8786
0101 2200 3771 4993 6351 7109 8818
0185 2216 3839 5020 6426 7114 8826
0444 2318 3906 5121 6451 7254 8924
0614 2419 3993 5182 6492 7379 9175
0615 2422 4019 5281 6516 7658 9226
0674 2464 4199 5487 6518 7674 9738
0971 2500 4250 5704 6588 7680 9757
1015 2559 4289 5818 6625 7881 9811
1210 2652 4476 5852 6640 7968 9921
1230 2720 4582 5888 6643 8061
1409 2795 4598 6070 6738 8134
1442 2917 4757 6125 6918 8291
1739 3037 4885 6217 6925 8319
2126 3147 4890 6244 6983 8577

# ఎన్నికలు నిర్వహిస్తాం

>> చేస్తామన్నారు. నిబంధనల మేరకు వారి సూచనలు అమలు చేసే అవకాశం పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎం ఎస్ హరేంధిర ప్రసాద్ కమిటీ నోడల్ ఆఫీసర్ మల్లిబాబు, రాష్ట్ర అంధ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్ర బాబు, రాష్ట్ర బధిర సంఘం జెనరల్ సెక్రెటరీ శశి కుమార్, రోడ్లు భవనాల శాఖ అడిషనల్ సెక్రెటరీ బి నరసింహా రెడ్డి సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ సెక్రెటరీ మురళి కృష్ణ, స్త్రీ, శిశు దివ్యాంగు అండ్ వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ సెక్రెటరీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ రామాలయం**
గొందిపల్లి (గ్రా), పెండ్లిమర్రి (మం), కడప జిల్లా.

**e-Procurement Tender**
**NIT NO. P1/COE/1409/2023 Dt: 09.11.2023**

దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు : ధర్మకర్త



BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-02-24) అక్కయ్యపాలెం జిఐ; PI90GOL5715161, 6044694, 6061195, 6061708, 6073376, 6106412, 6140944, 6179355, 6188342, 6267340. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5985243, 6091459, 6151438, 6192159, 6207875, 6266155. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5579913, 5905280, 5905514. అనంత్‌పూర్ సుభాష్ రోడ్ ; P567GOL6181874, 6181774, 6241373, 6247053. భీమవరం భీమవరం జీఎల్; P519SGL6166178, 6178843. (16-02-24) చీరాల సంత బజార్ I; P6R9GOL5704493, 5821779, 5856232, 6156376, 6216738, 6257034, 6257649. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5629436, 5871303. ద్వారకానగర్ జీఎల్; PI52GOL5387169, 5754650, 5857078, 5923882, 5923967, 5985178, 6095672, 6130508, 6157496, 6191190, 6215929, 6240424. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL6052091, 6051993, 6060006, 6151899, 6168255. గుడివాడ; P563GOL5965052, 6023383, 6041778, 6091399, 6122327, 6122479, 6181383, 6206965. గూడూర్; P5N7GOL5498224, 5612479, 5746950, 5969976. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5846256, 6156467, 6242263. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5896193, 6250452, 6250396. హిందూపుర్ లక్ష్మీ ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5433708, 5467805, 5946910, 6110218, 6148343, 6158333, 6180626, 6269558. (17-02-24) జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL4136662, 6035494, 6041084, 6090645, 6105919, 6105971, 6106031, 6125197, 6179784, 6217226, 6215941, 6239495, 6247497. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469SGL6180179, 6208005, 6218710, 6219596, 6239231. కంచర పాలెం జీఎల్; PI54GOL5879550, 5959924, 6043620, 6085631, 6090118, 6267371. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL6042945, 6074404, 6147301, 6179105, 6202093. కొత్తపేట గుంటూర్; P73FGOL5884156, 6059844, 6151000, 6189303. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5349683, 5559604, 6107529, 6107042, 6105844, 6108399, 6115819, 6140115, 6148277, 6147137, 6201076, 6210056, 6206743, 6208845, 6219415, 6225366, 6224667. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482SGL6225783. (19-02-24) మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; P6Q8GOL6033811, 6106320, 6105989, 6192123, 6210812, 6218187. మధురవాడ జీఎల్; PI93SGL6178236, 6178157, 6178062, 6200509, 6268268. మార్కాపూర్; PW03GOL5484344, 5762953, 5925676, 6197797. ముర్రిపాలెం జీఎల్; PI94GOL5715473, 6092394, 6217403. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5994932, 6073125, 6113106, 6217672, 6216807. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5692523, 5896601, 6058698, 6209779, 6230122. నెల్లూరు; P468GOL5883698, 5934710, 6125367. నెల్లూరు జిఐ; P19IGOL5536201, 5536135, 5619070, 5691670, 5716789, 5742698, 5748323, 5748275, 6116168, 6134028, 6133869, 6133273, 6170227. నెల్లూరు వేదయపాలెం జీఎల్; PXB5SGL6082822, 6149269, 6157432, 6199459, 6241244, 6260695. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5692705, 5878062, 6049752, 6081976, 6138993, 6139439, 6179822, 6189477. పాత గాజువాక జీఎల్; PB47GOL5253960, 5262573, 5832972, 6032148, 6032207, 6113799, 6116530, 6197145. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5183484, 5342882, 5368016, 5443921, 5863000, 6035989, 6157445, 6156948, 6216097, 6216416, 6216314, 6216820. (20-02-24) పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL6005206, 6024556, 6033017, 6053060, 6074553, 6074710, 6090997, 6121300, 6190405, 6241535, 6241817, 6241056. పెందుర్తి జీఎల్; PI92GOL5429679, 5447592, 5477039, 5599926, 5789608, 5845294, 5957773, 5964481, 5985812, 6017615, 6028028, 6044727, 6076875, 6081872, 6113544, 6114678, 6124619, 6124231, 6156953, 6156720, 6156841, 6177739, 6181948, 6192886, 6193360, 6193899, 6206364, 6220033, 6237426, 6238001, 6237955, 6237241, 6259102, 6268405. పీలేరు కడప రోడ్ జీఎల్; P6U9GOL5549658, 5545976, 5557222. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5438548, 5773177, 5784686, 5904903, 5954210, 5978073, 6102764, 6113151, 6178332. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL6082709, 6095403, 6103673, 6105950, 6123810, 6133960, 6148019, 6197264, 6197358, 6249448, 6264700, 6264924. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL6032037, 6033529, 6090927, 6147773, 6169932, 6177842, 6207222, 6241545. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5839043, 6026382, 6053496, 6052711, 6130174, 6130185, 6138749, 6215891, 6220926, 6224851, 6227850, 6246805. (21-02-24) శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5594117, 6059510, 6090594, 6121416, 6139120, 6192865, 6191083. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; P25WGOL5785533, 5785321, 6027046, 6178687, 6197322, 6247844, 6247744, 6265705. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PT47GOL6031868, 6050153, 6058680, 6075727, 6165208, 6199227, 6237891, 6240543. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5SGL6267758. తణుకు; P6I4GOL6091764, 6124844. తిరుపతి; P442GOL5790638, 6131340, 6131540, 6131601, 6132915, 6132232, 6132302. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL5600906, 5954349, 6062026, 6068018, 6247374. తిరుపతి లీలామహల్ జీఎల్; PNB1SGL6101298, 6100522, 6191359. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL6139852, 6158994. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9GOL5515849. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL6052086, 6266377. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PA76GOL5916967, 5968454, 5968595, 6073240, 6237330. విజయవాడ అజీత్ సింహ నగర్ జీఎల్; PLB9SGL5464228, 5934703, 6022872, 6073000, 6076644, 6076954, 6076832, 6092815, 6103727, 6101030, 6106927, 6165512, 6198022, 6207044, 6216280. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL5682285, 5742757, 5825980, 5826254, 5830306, 5830255, 5935158, 6006244, 6085034, 6127275, 6156945, 6240047. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL5875942, 6101379, 6101418, 6117002, 6160010, 6228924. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL5594496, 5642617, 5753020, 5815661, 5854447, 5967298, 6016038, 6024995, 6073921, 6073758, 6073649, 6072327, 6084689, 6134643, 6198516, 6239939. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; P409GOL5342171, 5434892, 5556374, 5637523, 5955527, 6052791, 6072708, 6157232, 6200235, 6247314, 6267133. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5337506, 5484464, 5978036, 5986072, 6219538, 6226586, 6269303. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL5896544, 6178405. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL5860471, 6041865. వైజాగ్; P408GOL5169135, 5190426, 5236132, 5272723, 5305344, 5305242, 5305054, 5305417, 5375274, 5375337, 5405724, 5405583, 5453108, 5457078, 5628091, 5628466, 5628184, 5642777, 5712404, 5712537, 5771005, 5815817, 6013875, 6032630, 6042462, 6081183, 6085192, 6084191, 6084014, 6100963, 6142704, 6139091, 6138589, 6149985, 6150202, 6192305, 6191334, 6208190, 6248200, 6258371, 6266958. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5599060, 5622451, 5620856, 5622141, 5621995, 5620202, 5622272, 5782967, 5782609, 5780592, 5849187, 5887527, 6031842, 6094881, 6134830, 6190711, 6190921, 6216149, 6216103, 6256118. విజియనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5683405, 5754598, 5754711, 5831169, 6024510, 6023099, 6058746, 6058881, 6093230, 6106770, 6115263, 6124395, 6242280, 6251120, 6251307.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మహాశివరాత్రికి గోపీచంద్ 'భీమా'



మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్ ట్రైనర్ భీమా.. ప్రమోషనల్ యాక్టివిటీస్ ఇటీవలమేకర్స్ ఫస్ట్ ఆఫర్‌ను లాచ్ చేయటంతో ప్రారంభ మయ్యాయి.. ఫస్ట్ ఆఫర్ వీడియో అందరినీ ఆశ్చర్య పరిచింది.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. గోపీచంద్ రూత్‌లెస్ పోలీసుగా కన్పించారు.. ఫస్ట్ ఆఫర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా రిలీజ్ తేదీని ప్రకటించారు. పోస్టర్‌లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్‌గా కన్పించారు గోపీచంద్,, భీమా మహాశివరాత్రికి మార్చి 8న థియేటర్ల లోకి రానుంది.. పండుగ సెలవులు కలిసిరాబోతున్న మాస్ సినిమాకు ఇది పర్ఫెక్ట్ డేట్ అని అంటున్నారు. ఈసినిమాలోగోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె.గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'

ఈ నగరానికి ఏమైంది? మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని,తనకంటూ ఓమార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. అయితే తాజాగా ఈ నగరానికి ఏమైంది చిత్రంలో అతని పాపులర్ డైలాగ్ అయిన 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తోనే అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది... వైశాలి రాజ్ హీరోయిన్., కాసుల క్రియేషన్స్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్ వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌తోపాటు చిత్రం విడుదల తేదీని తాజాగా ప్రకటించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నారు. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు.. హాస్యనటుడగా సహాయ నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న అభినవ్ గోమఠంలోని కొత్త కోణాన్ని నటుడిలోని మరో కోణాన్ని ఈచిత్రంలో చూస్తారన్నారు. అన్నిభావోద్వేగాల మేళవింపుతో లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. ప్రతిపాత్ర ఎంతోసహజంగా ఆకట్టుకునేలా సినిమా ఉంటుందన్నారు. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. త్వరలోనే టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. తరుణ్‌భాస్కర్, ఆలీ రేజా, మొయిన్, చక్రపాణి ఆనంద్, తదితరులు నటిస్తున్నారు.

# 'మెకానిక్' లాంటి సినిమాలను ఆదరించాలి'

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్.. ముని సహేకర దర్శకత్వం వహించారు.. ఎం. నాగమున్నెయ్య నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి , కొండ్రాపి ఉపేందర్ సహనిర్మాతలు. ఈచిత్రం ఆడియో సూపర్‌హిట్ అయ్యింది.. ఫిబ్రవరి 2న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ ఆయన బిజీ



షెడ్యూల్‌కారణంగా యూనిట్‌ను ఇంటికి పిలిపించుకుని ట్రైలర్‌ను ఆయన విడుదలచేశారని మేకర్స్ తెలిపారు. అనంతరం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్మాత,నటుడు డిఎస్‌రావు, శ్రీకాకుళం షెర్లాక్ హోం దర్శకుడు మోహన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వీడియో లైట్‌లో సందేశమిస్తూ నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్‌బాధిత ప్రాంతమని, ఎంతోమంది జీవితాలు, దీని కారణంగా నాశనం అయ్యారన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో నల్గొండ జిల్లాను పూర్తిగా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా చేస్తామనానని. ఈ ఫ్లోరైడ్ సమస్యను ప్రధానం తీసుకుని సమాజానికి సందేశం ఇచ్చేలా రూపొందిన మెకానిక్ వంటి సినిమాలనుప్రజలందరూ ఆదరించాలని అన్నారు. దీని ద్వారా సమాజానికి ఈ సమస్య బాధితుల బాధలు అర్ధమవుతాయన్నారు.. డిఎస్‌రావు, దర్శకుడ మోహన్, నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్ అయిన నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, తదితరులు మాట్లాడారు.



న్యూ ఈవెంట్ లుక్ : జాన్వీకపూర్

# 'ఊరుపేరు భైరవకోన..' రిలీజ్ డేట్

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు భైరవకోన.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కిల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాత. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాన్ని గౌరవిస్తూ, తెలుగుచలనచిత్ర పరిశ్రమ సంక్షేమం కోసం మేకర్స్ మొదట ప్రకటించిన తేదీని మార్పు



చేశారు.. ఊరు పేరు భైరవ కోన ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. అదే విషయాన్ని నరపకటించటానికి మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించారు. అతని వెనుక హీరోయిన్లు కన్పించారు.. ఈచిత్రం టీజర్, ట్రైలర్ 2 చార్ట్‌బస్టర్ పాటలు నిజమనే చెబుతన్నా.. హమ్మా హమ్మాతో ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు.

# థియేటర్‌లో చూడాలని.. శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: సోహెల్

'బిగ్ బాస్'ఫేం సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీకోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్‌పై ఎండిపాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్ కట్ బాలరాజు' మేఘ లేఖ, సునీలన, సిది హర్మంత్, ఇంద్రజ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంపాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. బూట్‌కట్ బాలరాజు ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలోమేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం , హీరోలు సందీప్ కిషన్, మంచు మనోజప్, రోషన్ కనకాల, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హీరో సోహెల్ మాట్లాడుతూ, పాషా లాంటి నిర్మాత దొరకటం నా అదృష్టం అన్నారు. చాలా హార్డ్‌వర్క్‌చేసి సినిమానునిర్మించారని తెలిపారు. ఈసినిమాతో నిర్మాతల



కష్టాలు మరింతగా అర్ధమయ్యాయని అన్నారు. నిర్మాత దిల్‌రాజుగారికి మా పరిస్థితి చెప్పామని, ఆయన చాలాగొప్ప మనసుతో నైజాం ఏరియా నేనుచూసుకుంటా... మీరు ఒత్తిడి తీసుకోవద్దు.. అని చెప్పారన్నారు. ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఏలూరు విజయ్ గారు సినిమా నచ్చి తీసుకున్నారని అన్నారు. ఫిబ్రవరి 2న థియేటర్లలో ఈచిత్రాన్ని చూడాలని తెలుగుప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్క రిస్తున్నానని అన్నారు. సందీప్‌కిషన్, హీరో మంచు మనోజ్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, హీరో రోషన్‌కనకాల, విరాజ్ అశ్విన్, దర్శకులు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్, చిత్ర దర్శకుడు శ్రీ కోనేటి, బెక్కం వేణుగోపాల్, నిర్మాత పాషా మాట్లాడారు.

# గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1లో అర్బాజ్ ఖాన్

యువ నటుడు అశ్విన్‌బాబు హీరోగా మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మాణంలో గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రీకరణ జరుగుతున్న సంగతి తెలిసిందే.. అప్సర్ దర్శకత్వం వహిస్తునాననరు. ఈచిత్రంలోకి తాజాగా బాలీవుడ్ నటుడు అర్బాజ్‌ఖాన్ అడుగుపెట్టారు. మెగాస్టార్



చిరంజీవి జై చిరంజీవ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచమమైన బాలీవుడ్ నటుడు ఇటీవల మలయాళంలో సూపర్‌స్టార్ మోహన్‌లాల్ బిగ్ బ్రదర్ సినిమాలో కూడ నటించారు. చాలా ఏళ్లతర్వాత మళ్లీ ఒక తెలుగు చిత్రంలో నటించటం ఆయనకు అమితమైన సంతోషాన్నిచ్చింది..అది గంగా ఎంటర్‌టైన్ మెంట్స్ ప్రొడక్షన్ నెం1లో తెరకెక్కుతున్న ఒక డిఫరెంట్ కథలోని ముఖ్య పాత్రలో జరగటం ఇంకా ఆనందంగా ఉందంటున్నారు. ఈసందర్భంగా నిరానమత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.. అశ్విన్‌బాబు హీరోగా వైవిధ్యమైన కథతో తెరకెక్కుతోందన్నారు.మా సంస్థ మొదటి నిర్మాణంలోనే అర్బాజ్ ఖాన్ గారితో పనిచేయటం చాలా సంతోషంగాఉందన్నారు. కొత్తకథ, కథనాలతో రూపొందుతోందని తెలిపారు. న్యూఏజ్ సినిమా అన్నారు. ఆర్బాజ్ గారి పాత్ర అద్భుతంగా ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# 'గేమ్ ఆన్' ప్రీ గేమ్ ఈవెంట్

కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించిన చిత్రం 'గేమ్ ఆన్'. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించారు. ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్యామీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఎపి, తెలంగాణలో చేసిన మాసివ్ ప్రమోషన్స్‌లో మూవీ టీంకు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రీ గేమ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రముఖ నిర్మాత వివేక్ కూచి



భొట్ల,నటుడు శివబాలాజీ హాజరయ్యారు. వివేక్ కూచిభొట్ల ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం బిగ్‌టిక్కెట్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈసినిమాను చూశానని, మంచి కాన్సెప్ట్‌తోబాగా తీశారన్నారు. ఫస్ట్‌టైం డైరెక్టర్‌లా ఎక్కడా అన్పించలేదన్నారు. ప్యాక్డ్ స్క్రిప్టుతో రూపొందించారని తెలిపారు. హీరో గీతానంద్ పెర్ఫామెన్స్ బాగాచేశారన్నారు. మంచి కంటెంట్‌ఉన్న సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారని తెలిపారు. ఈచిత్రాన్ని కూడ ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. నటుడు శివబాలాజీ మాట్లాడూత, తాను ఇండస్ట్రీలోకి రావటానికి మూల కారణం హీరో, డైరెక్టర్ నాన్న కుమార్‌గారే అన్నారు.వీళ్లిద్దరినీ నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని అన్నారు. దయానంద్ అనుభవం ఉన్న దర్శకుడిగా పనిచేశారన్నారు. గీతానంద్ పేరు వెనుక కూడ ఒక స్టోరీ ఉందన్నారు. గీతా ఆర్ట్స్ ఎంత సక్సెస్ అయ్యిందో గీతానంద్ కూడ సక్సెస్‌ఫుల్ హీరోగా కొనసాగుతాడని నమ్మకం ఉందన్నారు.. నేహా సోలంకి బాగా నటించిందన్నారు. ఫిబ్రవరి 2న విడుదల అవుతన్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో గీతానంద్, హీరోయిన్ నేహాసోలంకి, శుభలేఖ సుధాకర్,డైరెక్టర్ దయానంద్, నిర్మాత కస్తూరి రవి మాట్లాడారు.

**యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రాన్ని హమ్స్ టెక్‌ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్‌బీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమాఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అపూర్వరావ్ మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే...**

## జాబ్స్ సంతృప్తి ఇవ్వలేదు

మా స్వస్థలం ఒంగోలు..నాన్న ఉద్యోగరీత్యా ఫ్యామిలీ గుజరాత్ షిఫ్ట్ అయ్యాం.. నాన్న రిలయెన్స్ ఆయిల్ ఇండస్ట్రీలోవర్క్ చేసేవారు. నా బాల్యం గుజరాత్‌నే గడిచింది.. అక్కడి నుంచి కొన్నాళ్లు కువైట్ వెళ్లాం... కువైట్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్ కంప్లీట్ చేశాను. ఇండియాకు తిరిగి వచ్చాక గ్రాడ్యుయేషన్ చేసి కొంతకాలం జాబ్స్‌చేశాను.. జాబ్స్ నాకు సంతృప్తి నివ్వలేదు.. సినిమాల మీద ఆసక్తి ఉన్నా, పేరెంట్స్‌న, ఫ్రెండ్స్ ఎవరూ ఎంకరేజ్ చేసేవారు కాదు.. కొన్నాళ్లకు యాక్టింగ్‌వైపు రావాలని నిర్ణయించుకుని హైదరాబాద్‌లో దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్‌లో చేరి ట్రైనింగ్ తీసుకున్నా... ఆ టైమ్‌లోపరిచయమైన కొందరు అసిస్టెంట్ డైరెక్టర్స్, వారి కామన్ ఫ్రెండ్స్ ద్వారా హ్యాపీ ఎండింగ్ సినిమా ఆడిషన్స్‌కు పిలిచారు.. తెలుగు బాగా మాట్లాడే అమ్మాయి కావాలి.. బాగా పెర్ఫామ్‌చేయాలి అనేది వాళ్ల రిక్వైర్‌మెంట్..నేను తెలుగమ్మాయినే..నేను చేసిన ఆడిషన్ వాళ్లకు నచ్చి ఈసినిమాలో హీరోయిన్‌గా తీసుకున్నారు.. దీనికంటే ముందే చాలా సినిమాలకు ఆడిషన్ చేశాను.. నేను వారికి నచ్చినా డిఫరెంట్ రీజన్స్‌వల్ల ఆఫర్స్ రాలేదు..హ్యాపీ ఎండింగ్ సినిమా కు యూత్‌ఫుల్ మూవీ అనే పేరు వచ్చింది.. కానీ సినిమాలో చాలా హ్యూమర్ , ఫన్ ఉంటాయి... ప్రతిపది నిముషాలకు బాగా నవ్వుకుంటారు.. మాకు ఆ విషయం తెలుసుకాబట్టి బయట సినిమా మీద ఎలాంటి ఇంప్రెషన్‌ఉన్నా టెన్షన్ పడటం లేదు..సినిమా చూసినవాళ్లు బాగా ఎంజాయ్ చేస్తారు.. ఎంటర్‌టైన్ అవుతారు.. ఈమూవీలో హీరోకు ఒక ప్రాబ్లమ్ ఉంటుంది..దాని వల్ల ఆయన చేయాలనుకుంటన్న పనులు చేయలేకపోతాడు.. ఈ కాన్‌ఫ్లిక్ట్‌ను హీరో ఎలా ఎదుర్కొ న్నాడు.. అందుకు అతనుచేసే ప్రయత్నాలు హ్యూమరస్‌గా ఉంటాయి.. ఝాన్సీ, అజయ్ ఘోష్ క్యారెక్టర్‌న కూడ చాలా ఫన్ క్రియేట్ చేస్తాయి. మన సినిమా సెన్సిబులిటీస్‌లోనే హీరోయిన్‌గా నా ప్రత్యేకత చూపిం చాలని కోరుకుంటున్నాను. శ్రీలీల, సమంతలా నేను కూడ అలా వెర్సటైల్ నటిగా పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నా.. శేఖర్ కమ్ముల లాంటి దర్శకులతో పనిచేయాలని ఉంది.. నేను డ్యాన్సులు చేయగలను. చిన్నపుడే భరతనాట్యం నేర్చుకున్నాను. సింగింగ్‌లోనూ ప్రాక్టీస్ ఉంది..టీం మొత్తం పనిచేసినవాళ్లంతా దాదాపు కొత్తవాళ్లమే దర్శకుడు కౌశిక్ మా అందరి సజెషన్స్, ఆలోచనలు తీసుకునేవారు. టీం వర్క్‌గా మూవీని చేశాం.. థియేటర్‌లో ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా చూడాల్సిన సినిమా ఇది.. డైలీ లైఫ్‌లో ప్రెజర్ ఫీలయినవాళ్లు మా మూవీ చూస్తే రిలీఫ్ అవుతారు.



**కలర్‌ఫొటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలతో యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు సుహాస్... కంటెంట్ ఓరియెంటెడ్‌గా వైవిధ్యమైన సినిమాలుచేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సుహాస్ హీరోగా నటించిన తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఫిబ్రవరి 2న రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఈచిత్రాన్ని జిఎ2 పిక్చర్స్ , దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించాయి.. దర్శకుడు దుశ్యంత్ కటికనేని రూపొందించారు. తాజాగా ఈచిత్రం గురించి హీరో సుహాస్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## పూర్తి నమ్మకంతో ఉన్నాం:



గత ఏడాది ఫిబ్రవరిలో రైటర్ పద్మభూషణ్ రిలీజై మంచి సక్సెస్ అందుకుంది.. ఈ ఫిబ్రవరికి ఈచిత్రం రాబోతోంది.. ఈసినిమా కూడ విజయం సాధిస్తుందనే నమ్ముతున్నాం.. ఈ మధ్యే బాబు పుట్టాడు.. మంచి జరుగుతుందనే అన్పిస్తోంది.. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు ఎక్కువ రోజులు ప్రిపేర్ అయ్యాం.. బ్యాండ్ కొట్టటం నేర్చుకున్నా.. కథలో బాగా కనెక్ట్ అవ్వాలని అనుకున్న సీన్స్ ప్రాక్టీస్ చేశాం... రెండుసార్లు గుండు గీయించుకున్నా.. అలా రెండేళ్లపాటు ఈ ప్రాజెక్టును నమ్మి కష్టపడ్డాం.. మా నమ్మకం.. రెండేళ్ల కష్టం సక్సెస్ రూపంలో మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. ఈ కథలో జరిగిన ఇన్స్‌డెంట్స్ నేను రియల్ లైఫ్‌లో చూడలేదు గానీ మాడైరెక్టర్ చూపిన సంఘటనలు కథలో సగం వరకు ఉంటాయి. తను చూపినవి తనకు లైఫ్‌లో జరిగిన కొన్ని సందర్భాల స్ఫూర్తి ఈ కథలో ఉంది.. మిగతాది సినిమాటిక్ లిబర్టీ తీసుకుని చేశాడు.. ఇది 2007లో జరిగే కథ... ఈసినిమా కథ ఇంటర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది.. అక్కడి నుంచి ఒక హైలోకి వెళ్తుంది... ఇంటర్వెల్ వరకు చూశాక సినిమా బాగా చేశారనిఫీల్ అవుతారు.. ఆ తర్వాత మూవీ ఎమోషనలనగా ఫీల్‌తో ఉంటుంది.. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాలు సరదాగా సాగుతుంటాయి.. కలర్ ఫొటోలో ఎమోషన్ కూడ ఉంటుంది.. కానీ ఈసినిమాలో హై ఎమోషన్ ఉంటుంది. రేపు సినిమా చూవాక ఇంత ఎమోషనల్‌గా ఎలా నటించారనిమీరే అడుగుతారు.. దుశ్యంత్ చెప్పిన కథ నచ్చి వెంకటేష్ ధీరజ్‌కు, గీతా ఆర్ట్స్ వారికి విన్పించి ప్రాజెక్టు సెట్ చేశాడు..

# స్విమ్మింగ్ పూల్‌లో పడి విద్యార్థి మృతి

## - సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పరిపాలన అధికారి కార్యాలయం ఎదుట ధర్నా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం స్విమ్మింగ్ పూల్లో ప్రమాదవశాత్తు పడి అగ్రహారంకు చెందిన విద్యార్థి మృతి చెందాడు. మంగళవారం స్థానిక అగ్రహారంలో శ్రీ కృష్ణదేవరాయ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న అగ్రహారంకు చెందిన సాయి రోహిత్ (7) స్థానిక బాలయోగి స్టేడియం పరిధిలో ఉన్న స్విమ్మింగ్ పూల్లో పడిపోవడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మార్చురీకి తరలించారు. సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపణల నేపథ్యంలో ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు అధిక సంఖ్యలో యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిరావడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం అక్కడ నుంచి స్థానిక పరిపాలనాధికారి ఆఫీసుకు తరలివచ్చి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిసి కెమెరాలు రికార్డులను పరిశీలించాలని కోరారు. సరియైన సెక్యూరిటీ ఏర్పాట్లు లేకపోవడం తదితర వాటి వల్ల అదేవిధంగా స్టేడియం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి చెందాడని తక్షణం సిబ్బందిపై సస్పెన్షన్ విధించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని వారు నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పరిపాలనాధికారి మునిస్వామి పుదుచ్చేరి ముఖ్యమంత్రి కార్యాలయానికి పరిస్థితిని వివరించారు. దీంతో బాలుడి కుటుం బానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీంతో బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బాలుడికి తల్లి, తండ్రి, సోదరుడు ఉన్నారు. పరిపాలన అధికారి మునిస్వామి బాలుడు చనిపోయిన ప్రదేశం అయిన స్విమ్మింగ్ పూల్‌ని పరిశీలించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రత్యేక హోదా ఇవ్వండి



## - ప్రధానికి బహిరంగ లేఖ రాసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంను అనుసరించి రాష్ట్ర బాగు,భవిష్యత్తు కోసం రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇవ్వాలని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖను రాసారు.విజయవాడలో పీసీసీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో షర్మిల పాల్గొన్నారు.ఈ కార్యాయలంలో ఏపీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ సమావేశంలోను ఆమె పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు,జగన్ ప్రభుత్వాల విభజన చట్టం -2104ను అనుసరించి రాష్ట్రానికి సంబంధించి ఒక్క వాగ్దానాన్ని సైతం కేంద్రం అమలు చేసే దిశలో వత్తిడి చేయలేదన్నారు.నాటి కాంగ్రెస్ చట్టాలను అమలు చేయాలని కోరుతూ ప్రధాని మోడీకి లేఖ రాసామన్నారు.ఈ లేఖ పత్రులను ఆమె మీడియాకు విడుదల చేసారు.లేఖలో రాష్ట్రాన్ని ఆదుకునే బాధ్యత కేంద్రానిదేని ప్రధానికి గుర్తు చేసారు.ఆ రోజున తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఒక చారిత్రాత్మక అవసరంగా గుర్తిస్తూనే ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని నిర్ణయించిందన్నారు.అటు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం కుడా ఎన్నో వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంలో రూపొందించిందన్నారు.10 సంవత్సరాల తరువాత ప్రజలను తీవ్ర నైరాశ్యలోకి తోసేస్తూ అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలపై ఎటువంటి చర్యలు తీసు కోలేదన్నారు. ప్రత్యేక హోదా,. పోలవరం ప్రాజె క్టుకు జాతీయ హోదా ఈ అత్యంత ప్రముఖమైన వాగ్దానాలు,సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా నాటి ప్రధాని ఇచ్చిన హామీని తదుపరి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు.దీని వలన ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రంగాల్లో తీవ్ర నష్టం కలిగింది.దుగ్గరాజపట్టణం పోర్టు రాలేదు,వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ అమలు కాలేదు.విశాఖలో ప్రత్యేక రైల్వే జోన్ ఇంకా ఆచరణలోకి రాలేదు. కలహాండి-బలంగీర్,బుందేల్‌ఖడ్ తరహాలో రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉంద న్నారు. వైజాగ్:- చెన్నయి పారిశ్రామిక కారిడార్ నిర్మించాల్సి ఉందన్నారు, కొత్త రాజధాని నిర్మాణానికి మద్దతు ఇవ్వాలన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్ర పునరాలోచన చేయాలన్నారు.ఈ అంశాలన్నింటిని పార్లమెంట్‌లో రాష్ట్రపతి చేసే ప్రసంగపాఠంలో పొందు పర్చాలన్నారు.

# అబద్ధాలు, మోసం, కుట్ర, కుటిలత్వం ఇదేనా చంద్రబాబు మీకు తెలిసింది!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** కుట్ర, కుతంత్రం, కుటిలత్వం, మోసం, అబద్దాలకు చంద్రబాబు కేరాఫ్ అని జిల్లా ఇంచార్జి నుంచి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ధ్వజమెత్తారు. ఇంకా అబద్దాలతో నెట్టుకొద్దామని చూస్తున్నాడని విమర్శించారు. స్థానిక ఏవి అప్పారావు రోడ్డు శ్రీనివాస నగర్‌లోని తన కార్యాలయంలో మంత్రి వేణు మంగళవారం మద్యాహ్నం ఎమ్మెల్యే రాజాతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ సత్యమేవ జయతే అంటూ అహింసా వాదంతో ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని అయితే చంద్రబాబు అందుకు భిన్నంగా అసత్యమేవ జయతే అంటూ అబద్దాలను వల్లి వేస్తున్నారని మంత్రి వేణు విమర్శించారు. సోమవారం కాతేరులో జరిగిన తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభలో పెత్తందారులు, పేదలు అంటే చంద్రబాబు గొప్పగా నీతులు చెప్పారని, అయితే ఆ సభలో నీడ పట్టున చంద్రబాబు ఉంటే, ప్రజలు ఎండలో మగ్గారని, దీనిని బట్టి పెత్తందారులు ఎవరో అందరికీ అర్థమైందని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, పైగా ఆయన ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు. చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌కి దక్కుతుందని అందుకే జగన్ పట్ల ప్రజలకు విశ్వాసం ఏర్పడిందని మంత్రి వేణు చెప్పారు. అబద్దానికి చంద్రబాబు, నిజానికి జగన్ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆ నిజంపై నిందలు మోపేలా చంద్రబాబు చేసిన ప్రయత్నం ఫలించబోదని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరైనా సరే అధికారంలోకి రావడం కోసమే పార్టీ పెడతారని అలాంటిది ఎవర్నో అధికారంలోకి తీసుకురావడానికి పవన్ కళ్యాణ్ ప్రయత్నించడం శోచనీయమన్నారు. ఏ పార్టీ అయినా పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తుందని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని మంత్రి వేణు గుర్తు చేశారు. అలాంటిది వివిధ పథకాల ద్వారా పేదలకు సాయం అందిస్తున్న జగన్మోహనరెడ్డిని ఓడించాలని పవన్ కళ్యాణ్ అనడం, అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా అమలు చేయలేదని మంత్రి వేణు పేర్కొంటూ హామీలు అమలు చేసి, పేదలకు న్యాయం చేస్తున్న జగన్‌ని ఓడిస్తాననడం ఎంతవరకు న్యాయమో విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. చంద్రబాబు విద్యార్థులను, యువతను, మహిళలను, చివరకు వృద్ధులను సైతం మోసం చేశాడని మంత్రి వేణు విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌ని సైకో అని విమర్శిస్తూ చంద్రబాబు సైకోలా ప్రవర్తిస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు.జగన్ చేస్తున్న మంచి పనులు చూసి నిద్రపట్టక మత్తు సేవించి మాట్లాడుతున్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం కంటే తన కొడుకు సన్ క్షేమమే ముఖ్యం అన్నారు. చంద్రబాబుతో పొత్తుల విషయంలో పవన్ కళ్యాణ్ మరోసారి ఆలోచించాలన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలను కూడా అమలు చేయలేదన్నారు.



ఇచ్చిన హామీలు నెరవేర్చిన జగన్‌పై విమర్శలా!
ఎవరో రాసిచ్చిందది చదివి మాపై ఆరోపణలా !
చంద్రబాబుపై ధ్వజమెత్తిన మంత్రి వేణు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

# ఇండిగో విమానంలో సాంకేతికలోపం, పైలట్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**గన్నవరం, జనవరి 30, ప్రభాతవార్త :** గన్నవరం విమానాశ్రయంలో ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అటు ప్రయాణికులు, ఇటు విమానాశ్రయ సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. మంగళవారం మద్యాహ్నం హైదరాబాద్ నుండి ప్రయాణికులతో ఇండిగో విమానం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. విమానం ల్యాండింగ్‌కు ఏటిసి అనుమతి ఇవ్వటంతో పైలెట్‌లు విమానాన్ని ల్యాండింగ్ చేసే ందుకు ప్రయత్నించారు. ఈసమయంలో విమానం చక్రాలు బయటకు రాకపోవటంతో వెంటనే అప్రమత్తమైన పైలెట్ ఏటిసికి సమాచారం ఇచ్చి ల్యాడింగ్ చేయకుండా గాల్లోనే కొద్దిసేపు చక్కర్లుకొట్టారు. అనంతరం విమానం చక్రాలు బయటకు రావటంతో గన్నవరంలో క్షేమంగా ల్యాండింగ్ చేయటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా ఇదే విమానంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఉండటంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విమానం క్షేమంగా ల్యాండ్ అవ్వటంతో టిడిపి శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : నారా భువనేశ్వరి

**మార్టూరు, జనవరి 30 ప్రభాతవార్త** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి జైలు పాలు చేసిన నేపథ్యంలో తట్టుకోలేక గుండెలు ఆగి మరణించిన వారికి కుటుంబాలను చంద్రబాబునాయుడు సతీమణి నారా భవనేశ్వరి మంగళవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పర్చూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా భవనేశ్వరి ముందుగా చిననందిపాడు గ్రామానికి చెందిన మువ్వా సింగారావు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి తమవంతు సాయంగా రూ.3లక్షల ఆర్థిక సాయం చేశారు. యద్దనపూడి గ్రామానికి చెందిన తెదేపా అభిమాని టెక్కెం నాగేశ్వరరావు మృతి చెందారు. నారా భవనేశ్వరి యద్దనపూడి గ్రామానికి చేరుకొని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చురు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబ సభ్యులకు రూ.3లక్షల ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో బాధ్యతగా వ్యవహరించాలి

## ఇబిసి నేస్తం కింద పేద అగ్రవర్ణ మహిళలకు యేడాదికి రూ.15వేలు ఇస్తున్నాం



**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్ర స్థాయి నుంచి సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో అన్ని స్థాయిల ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులరు ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్నారు.తనకు ఓటు వేయని వారికి ఈ పథకాలు అందాలన్నారు.జగనన్న మనకు ఓటు వేయకున్నా మంచి చేసాడనుకోవాలనే అభిప్రాయం రావాలని పునరుద్ఘాటించారు.. సీఎంఓ,అధికార వర్గాలనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రజలందరికి మంచిచేయాలన్నది తమ లక్ష్యమన్నారు..సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికి కచ్చితంగా లబ్ది అందాలనా న్నరు.ఈ విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని వెల్లడించారు.ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని కల్పిస్తోందన్నారు.ఈ నెల్లోనే ఈబీసీ నేస్తం అమలు చేసా మన్నారు,.ఈ పథకం ద్వారా అగ్రవర్ణ పేదలకు మంచి జరుగుతుందన్నారు, ఈబీసీ పేదమహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. విద్యాదీవెన, విద్యావసతి దీవెన,సున్నా వడ్డీ పథకం,వైఎస్సార్ చేయూత,ఆసరా అన్ని పథకాలు లబ్దిదారులకు అందాలన్నారు.వీటి గురించి అందరికి అవగాహన కలగాలన్నారు, ఈ దిశలో విశేష ప్రచారం జరగాలన్నారు.,.వాస్తవానికి కొన్ని శతాబ్దాలుగా మన చుట్టూ ఉన్న సమాజంలో ప్రజలకు సేవ చేస్తూ కేవలం తమ కష్టాన్ని మాత్రమే నమ్ముకుని పనిచేస్తున్న గొప్ప మనుషుల కోసం ఈ చేదోడు పథకాన్ని ప్రారంభించామన్నారు.అర్హత ఉండి లబ్దిచేకూరకపోతే ఎవరు కంగారు పడొద్దని గతంలో తాము సూచించామన్నారు..జాబితాలో పేరులేని వారు ఇంకా ఉంటే వార్డు,గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపామన్నారు.వారందరికి అర్హతను అనుసరించి లబ్దిని అందిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు..అర్హులందరికి ఎలా సాయం అందించాలన్నదే తమ ఆలోచనని వివరించారు.కుల,మతాలు,రాజకీయ పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పథకాలు వర్తింపజేయడంలో ఎక 2డా వివక్ష ఉండదన్నారు.అదే తమ ప్రభుత్వ విధానమని సీఎం జగన్ స్పష్టం చేసారు.పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలను నిరంత ప్రక్రియగా అమలు చేస్తామన్నారు.ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు.ఆయా పథకాల కింద అర్హత ఉండి,లబ్ది అందని వారికి అధికారులు ఖచ్చితంగా ప్రయోజనాన్ని కలిగించాలన్నారు.ఏ ఒక్క అర్హుడికి లబ్ది లభించకుంటే అందుకు అధికారులు బాధ్యులవుతారన్నారు.అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టరులు,సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉద్దేశించిన జాయింట్ కలెక్టర్లు పథకాల అమలుపై నిత్య పర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.సమగ్ర నీటిపారుదల అభివృద్ధి పథకంలో భాగంగా పోలవరం విస్తరణ పనులను చేపట్టాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు సీఎం జగన్ తెలిపారు.. రాజకీయాలకతీతంగా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనం అర్హులైన లబ్దిదారులందరికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అందుకే మనం గడప,గడప,జగనన్నకు చెబుదాం.జగపన్న సురక్ష.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను కార్యక్రమాలను నిర్వహించారు.సంక్షేమ కార్యక్రమాల అమలుకు మనం నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నామన్నారు.తనకు ఓటు వేసారా,లేదా అన్నది ముఖ్యం కాదన్నారు.తమ ప్రభుత్వ పనితీరు నచ్చితే.తాము అభివృద్ధికే ప్రాధాన్యతను ఇచ్చినట్లు గుర్తిస్తే వారే తనకు అండగా నిలుస్తారనా న్నరు..ఆయా ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్నప్పటికి లబ్దిపొందని వారికి వాటి ప్రయోజనాన్ని వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు మంచి జరిగితే ప్రభుతా వనికి మేలు జరుగుతుందన్నారు,.

వివిధ ప్రాయోజిత కార్యక్రమాలకు సంబంధించిన పురోగతిని గురించి అధికారుల నుంచి ఆయన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ప్రతి సంక్షేమ పథకం దాదాపుగా నిరంతర ప్రక్రియగా జరుగుతాయి,లబ్దిదారుల ఎంపిక ఎప్పటికప్పుడు జరుగుతుందన్నారు.



# శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రద్దీ తగ్గలేదు. గత కొన్ని వారాలుగా మంగళవారం రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలకు ఆదరణ పెరుగుతుంది. మంగళవారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ఇక మంగళవారం తెలుగుదేశం నాయకులు గన్నవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావ్, చిత్తూరు తెలుగుదేశం నాయకులు గురజాల జగన్మోహన్ ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.కాగా ఓబిసి జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ కుటుంబసమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. మహిమాన్విత రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి ప్రోటోకాల్ ఎఇఓ సతీష్ మాలిక్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా స్వామి అమ్మవార్లకు 45 మంది అభిషేకం జరిపించుకున్నారు. కాగా సాయంత్రం ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు 20 జరిగాయి. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన చెంగల్వరాయ స్వామి ఆలయంలో మంగళవారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు జరిపారు.అలాగే రంగుల గోపురం వద్ద వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.ఉదయం నుంచి ఆలయాన్ని చక్కగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు షణ్ముఖుని దర్శించుకున్నారు.

# రాష్ట్రంలోని మూడు డిస్కంలకు పదిలోపు ర్యాంకులు

**విజయవాడ(గన్నవరం), జనవరి 30, ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్రంలోని మూడు డిస్కంలకు దేశవ్యాప్తంగా పదిలోపు ర్యాంకులు సాధించాయని స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎనర్జీ కె.విజయానంద్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి కేంద్రవిద్యుత్‌శాఖ దేశవ్యాప్తంగా 62 డిస్కంల పనితీరు ఆధారంగా ర్యాంకులు ఇవ్వగా మన రాష్ట్రంలోని మూడు డిస్కంలు మంచి ర్యాంకులు సాధించటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు. రాష్ట్రవ్యాప ంగా విద్యుత్ సరఫరా నష్టాలు గతంలో 6.7శాతం ఉండగా ప్రస్తుతం 5.31శాతానికి తగ్గించగలిగామని, మూడు డిస్కంల పరిధిలోనూ 24గంటలు నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను గణనీయంగా తగ్గించటంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వైఫల్యాలను తగ్గించగలిగామన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వినియోగదారుల ఇబ్బందులను వేగవంతంగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ ర్యాంకులు సాధించటానికి కృషిచేసిన డిస్కంల యండిలను అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# మార్టూరు గ్రానైట్ పరిశ్రమల్లో అధికారుల దాడులు

## వైఎస్సార్సీ కక్షసాధింపు ధోరణి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మార్టూరులోని గ్రానైట్ పరిశ్రమలపై మంగళవారం మధ్యాహ్నం అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు..దీంతో అక్కడ ఒకింత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మార్టూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అనుచరులు సంఘటనా స్థలానికి చేరుకుని అధికారుల తీరుపై మండిపడ్డారు.. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతర జిల్లాల అధికారులు రావటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఉద్దేశ్యపూర్వకంగా దాడులు నిర్వహించటం ఏంటని? అధికారులనుద్దేశించి ఎమ్మెల్యే నిలదీశారు.. అందరికీ ఒకే న్యాయం ఉండాలని, కానీ ఇవాళ అధికారులు వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆగ్రహం వెలిబుచ్చారు.. పై అధికారులు చెప్పారని వేధింపులకు గురిచేస్తారా? అంటూ నిలదీశారు. అన్నిపరిశ్రమలపై దాడులు చేయకుండా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయటంలో అంతర్యం ఏంటని నిలదీశారు.. ప్రజలపై, తెదేపా సానుభూతిపరులపై కక్షసాధింపుచర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.. కాగా ఎమ్మెల్యే లేవనెత్తిన ప్రశ్నలపై అధికారులు మిన్నకుండిపోయారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

# నిన్న ప్రశంసాపత్రం.. నేడు రిమాండ్ పత్రం

## - లంచావతారం ఎత్తిన జిల్లా మలేరియా అధికారి
## - డిఎంఒ మేరకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎడిఎంఒ

**ఒంగోలు, ప్రభాతవార్త** కింది స్థాయి ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాల్సిన జిల్లా ఉన్నతాధికారి తన కింది స్థాయి సిబ్బంది నుంచే లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సదరు అధికారిణి నాలుగు రోజుల కిందట జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ అధికారిణిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం. ఈ సంఘటనకు పూర్తి వివరాలను ఏసీబీ డీఎస్పీ వల్లూరు శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు..దోర్నాలలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తున్న ఇజ్రాయిల్‌కు 2016-21 ఏడాదికి సంబంధించి పీఆర్సీ బకాయిలు రూ.16,86,103లు రావాల్సి ఉంది. ఈ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జ్ఞానశ్రీకి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ క్రమంలో రావాల్సిన బకాయిలో 25 శాతం తనకు ఇస్తే బకాయి నిదులు విడుదల చేస్తానని ఆమె చెప్పారు. దీంతో విసిగి వేసారిన ఇజ్రాయిల్ తన బకాయిలు విడుదలతో పాటు ప్రమోషన్ ఇప్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్ విచారణకు స్వీకరించిన హైకోర్టు ఆఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో కదిలిన రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ అంశానికి సంబంధించి వస్తున్న చర్యలపై వెంటనే వివరాలు తెలియజేయాలని డీఎంఓ జ్ఞానశ్రీని ఆదేశించారు. దీంతో ఆమె మరోసారి ఇజ్రాయిల్‌తో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని అకౌంట్లో జమ అయిన తర్వాత తాను 25శాతం చెల్లించాలని మరోసారి స్పష్టం చేశారు. విక్రయంలో ఈనెల 16వ తేదీ ఇజ్రాయిల్ అకౌంట్లో పీఆర్సీ బకాయి నిధులు జమయ్యాయి. అప్పటి నుండి తనకు రావాల్సిన లంచం గురించి ఆమె తరచూ ఇజ్రాయిల్‌ను అడగడం జరుగుతుండేది.



# టంగుటూరు టోల్‌గేట్ వద్ద రూ.కోటి పట్టివేత

**టంగుటూరు, ప్రభాతవార్త** టంగుటూరు సమీపంలోని జాతీయరహదారిపై ఉన్న టోల్‌గేట్ వద్ద కోటి రూపాయల నగదును పట్టుకున్న ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుకుంది. పోలీసుల కథనం మేరకు చెన్నై నుండి గుంటూరు వెళుతున్న ఇన్నోవా కారును మార్గమధ్యంలోని టోల్‌గేట్ వద్ద పోలీసుల సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీచేయగా కారులో నగదు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు కారును టంగుటూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కారులోని నగదును లెక్కించగా కోటి రూపాయలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నగదును ట్రెజరీలో చెల్లించనున్నట్లు తెలిపారు. కారులోని ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిండగా ఈ నగదును షూటింగ్ నిమిత్తం చెన్నై నుండి గుంటూరుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు.

# 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ నోటిఫికేషన్

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మరో నోటిఫికేషన్ జారీ అయింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొపెసర్ల భర్తీకి చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో మొత్తం 424 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు.ఈ పోస్టులను నేరుగా లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేయనున్నట్లు బోర్డు మెంబర్ కార్యదర్శి మంగళవారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వెల్లడించారు.వీటిలో 169 అసిస్టెంట్ ప్రొపెసర్ల భర్తీకి ఫిబ్రవరి6 విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని డీఎంఈ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్మెంట్ జరుగనందుని తెలిపారు.బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల కోసం ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# రెండోటెస్టుకోసం ప్రాక్టీస్ షురూ!





**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ను ఓటమితో ఆరంభించిన టీమిండియా వచ్చేనెల 2వ తేదీ విశాఖ వేదికగా రెండో టెస్టుకు పోటీపడుతోంది. ఎలాగైనా గెలిచి సిరీస్‌లో బోణీకొట్టేకసితో ఉంది. ఇంగ్లండ్ జట్టుకూడా తొలిమ్యాచ్ తరహాలోనే రెండో టెస్టును గెలిచేందుకు సిద్ధపడుతోంది. బుధవారం నుంచి ప్రాక్టీస్ సెషన్స్‌లో రెండు జట్లు పాల్గొంటున్నాయి. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఇంగ్లండ్‌ను ఓడించడం అంత ఈజీ కాదు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మకు తన అమ్మమ్మ ఇలాకాలో మరోసారి కఠినపరీక్షే ఎదురవుతోంది. కాగాభారత జట్టుకు గట్టిదెబ్బలే తగిలాయి. తొలిటెస్టులో గాయపడిన స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, ఇపుడురెండోటెస్టుకు దూరం అయానయరు. వారిస్థానంలోసర్ఫరాజ్‌ఖాన్, సౌరబ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపికచేసింది. ఇక రాహుల్‌స్థానంలో రజత్‌పాటిదార్ అరంగేట్రంచేస్తున్నాడు. రజిత్ లేదా సర్ఫరాజ్‌ఖాన్‌లలో ఎవరో ఒకరు టెస్టుక్రికెట్ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది. వీరిదనదరూ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. మేనేజ్‌మెంట్‌మాత్రం పాటిదార్‌వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక తొలిటెస్టులో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లిలేని లోటు స్పష్టంగా కనిపించింది.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకడుతున్నపుడు కోహ్లీ వంటి ఆటగాడు జట్టులో ఉండేపరిస్థితి మరోవిధంగా ఉండేది. వ్యక్తిగత కారణాలతో విరాట్‌రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడు.సిరీస్‌మొత్తానికి కూడా కోహ్లీ దూరం అవుతాడన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఆటగాళ్ల శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్లపైనే ఉన్నాయి. తొలిటెస్టులో విఫలం అయిన వీరు వైజాగ్ టెస్టులో అయినా తిరిగి ఫామ్‌లోకి వసానతరని ఆశిస్తున్నారు. ఇక విశాఖ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడినడ ఎసిఎ విడిసిఎ నరకికెట్‌స్టేడియంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో టీమిండియాకు ఓటమి లేదు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ భారత్‌ఘన విజయం సాధించింది. 2016లో జరిగిన ఇంగ్లండ్ మానయచ్‌లో భారత్ 246 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అలాగే 2019లతో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లోనూ 203 పరుగులుతేడాతో టీమిండియా భారీ విజయంతో నిలిచింది.



# ఆల్‌రౌండర్‌కు డీఎస్పీఉద్యోగం

## రూ.3 కోట్ల నగదు పురస్కారం

**లక్నో:** భారత మహిళల క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్ దీప్తిశర్మకు అరుదైన గౌరవం దకినకంది. 26 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్‌కు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం డీఎస్పీ హోదాను కల్పించింది. గత కొంతకాలంగా జట్టులో నిలకడగా రాణిస్తున్న దీప్తి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా (అవధ్‌పురి)కి చెందిన అమ్మాయి. తాజాగా లక్నోలో జరిగిన ఓకార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ దీప్తికి డీఎస్పీ నియామక పత్రంతోపాటు రూ.3 కోట్ల నగదు బహుమానం కూడా అందించారు. గత ఏడాది ముగిసిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలవడంతోపాటు 2022లో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం సాధించిన భారత జట్టులో దీప్తి సభ్యురాలిగాఉంది.ఈ సందర్భంగా దీప్తి హర్షం వ్యక్తంచేసింది. ఈమేరకు ట్వీట్‌చేస్తూ యుపిసీఎం నుంచి పురస్కారాలు అందుకుంటున్న ఫొటోలను షేర్‌చేసింది. 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దీప్తి ఇప్పటివరకూ 194 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు తీసింది.

# వీక్షకుల నుంచి ఎన్నో వెకిలి వేధింపులు!

## చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్

**ముంబయి:** భారత చెస్‌ప్లేయర్ తనకు ఎదురవుతున్న వేధింపులపై పెదవి విప్పారు. ఇటీవలజ రిగిన టోర్నమెంట్‌లో కొందరు వీక్షకులనుంచి తాను చేదు అనుభవం ఎదుర్కొన్నట్లు భారత చెస్‌ప్లేయర్ దివ్యా దేశ్‌ముఖ్ పేరొనకంది. నెదర్లాండ్స్‌లోజరిగిన టాటాస్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దివ్య తాను ఎదురొనకన్న అనుభవాన్ని ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. ఎప్పటినుంచో చెప్పాలని అనుకుంటున్నానని, నా టోర్నీ ముగిసేవరకూ వేచి ఉన్నానని అన్నది.క్రీడాకారి ణులతో వీక్షకకులు ఎలా వ్యవహరిస్తారో తాను గమనించానని, వారు ఆటమీదకంటే నాకురులు దుస్తులు,యాస వంటి అనవసర విషయాలేపట్టించుకుంటున్నారని తెలిపింది. క్రీడల్లో సామర్థ్యంతో సంబంధం లేకుండా తమపై ఒక అభిప్రాయానికివస్తుంటారని అలాంటివారి తీరుబాధించిందని ఆమె అన్నారు. అలాగే పురుషులతోపాటు మహిళలకు కూడా క్రీడల్లో సమాన హోదా దక్కాలని ఆశించారు. 18 ఏళ్ల దివ్య గత ఏడాది ఆసియా మహిళల చెస్‌ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. ఇటీవల జరిగిన టాటా స్టీల్‌మాస్టర్స్ 4.5 స్కోర్‌తో 12వ ర్యాంకుతో దివ్య ఆటను ముగించింది.




# ఐసిసి చీఫ్ పదవిపై జైషా నజర్!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌నియంత్రణమండలి కార్యదర్శిగా ఉన్న జైషా త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా ఎన్నికవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషాకు ఐసిసి ఛైర్మన్‌పదవి వరించబోతున్నదని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ఏడాది నవంబరులో ఐసిసి ఛైర్మన్‌గా జైషా బాధ్యతలుచేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకు గ్రౌండ్‌వర్క్ కూడా చకచకా ముగించినట్లు సమాచారం. ఈ వాదనలకు మరింత బలంచేకూర్చేలా ఆతడు త్వరలోనే రెండు కీలకపదవులకు రాజీనామాచేస్తున్నారు. జైషా ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శితోపాటు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్నారు. త్వరలోనే ఎసిసి వార్షిక సమావేశాలు ఇండోనేసియాలోనిబాలీలో జరగాల్సి ఉంది. ఈసమావేశాల్లోనే జైషా తన నిర్ణయాన్ని ప్రకటించే ఛాన్స్ ఉంది. ఎసిసి అధనయక్షుడి పదవీకాలం రెండేళ్లుకాగాప్రస్తుతం జైషా రెండో సంవత్సరంలో ఉన్నారు. ఇక 2019లో బిసిసిఐ సెక్రటరీగా ఎన్నికైన జైషా భారతక్రికెట్ బోర్డుకు కర్త, కర్మ, నరకియగా వ్యవహరిస్తున్నాడు.

# డేవిస్‌కప్ భారత్‌జట్టుకు పాక్‌లో భారీ భద్రత!

**కరాచి:** పాకిస్థాన్‌లో 60 ఏళ్ల తర్వాతపర్యటిస్తున్న భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాక్‌ప్రభుత్వం భారీ భద్రత కల్పిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వాధినేతకు ఇచ్చే ఐదంచెల భద్రతను భారత జట్టుకు అందిస్తోంది. ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సి ఉన్న డేవిస్ టెన్నిస్ వరల్డ్‌కప్‌గ్రూప్‌ప్లే ఆఫ్ టైలోభాగంగా భారత్ పాకిస్థాన్‌కువెళ్లింది. భద్రతా కారణాల రీత్యా భారత ఆటగాళ్ల అధికారులు పాక్ వెళ్లడానికి సందేహించినా తర్వాత పాకిస్థాన్ టెన్నిస్ ఫెడరేషన్ ఇచ్చిన హామీతో భారత జట్టు దాయాది దేశంలో పరనయటిస్తోంది. భారత డేవిస్‌కప్ టీమ్ చివరిసారిగా 1964లో పాకిస్థాన్‌లో ఆడింది. తర్వాత పాక్‌కు భారత్‌జట్టు వెళ్లడం ఇదే తొలిసారి కావడంతో డేవిస్‌కప్ టెన్నిస్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఐదుగురు ఆటగాళ్లు, ఇద్దరు ఫిజియోలు ఐటా అధికారులు ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నారు. ప్రయాణంలో భారత్‌జట్టుకు ఎస్కార్ట్ వాహనాలు, హోటల్స్‌లో వారికి వివిఐపి ఆతిథ్యం దక్కుతోంది. మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఇస్లామాబాద్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలుచేస్తున్నారు. ఇస్లామాబాద్‌లోపదివేల సీసీ కెమేరాలతో నగరం నిఘా నీడిలో ఉంది. పిటిఎఫ్ కారనయదర్శి కల్నల్ గుల్ రెహ్మాన్ మాట్లాడుతూ 60 ఏళ్ల తర్వాత భారత డేవిస్‌కప్‌జట్టు పాక్‌లో ఆడుతోందని, భారత జట్టుకు మేం ఐదంచెల భద్రత కల్పిస్తున్నామని ఇస్లామాబాద్ అంత సేఫెస్ట్ సిటీ మరోటి లేదని, ఇప్పటికే ఇక్కడ ఎన్నికల హడావిడి మొదలయిందని, ఎన్నికల క్రమంలో ఇప్పటికే భద్రత పెరిగిందని, టెన్నిస్‌జట్టుకు భద్రతపరంగా రాజీపడేన ప్రసక్తేలేదన్నారు. ఈ టూర్ సక్సెస్ అయితే తర్వాతభారత క్రికెట్ జట్టు కూడా పాకిస్థాన్‌లోపర్యటిస్తే చాలా సంతోషిస్తానని టోర్నీలో పాక్ తరపున ఆడుతున్న అకీల్ ఖాన్, ఐసమ్ ఉల్ హక్‌లు పేర్కొన్నారు.

# మయాంక్ అగర్వాల్‌కు అస్వస్థత

## అగర్తలా ఆసుపత్రిలో చికిత్స




**అగర్తలా:** టీమిండియా క్రికెటర్ కర్ణాటక జట్టు రంజీ సారథి మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అగర్తలాలో త్రిపురతో ముగిసిన మ్యాచ్‌లో గెలిచిన అనంతరం కర్ణాటక జట్టు సూరత్‌కు పయనం అయింది. విమానంలో కర్ణాటక జట్టుతో ఉన్న అగర్వాల్ నోటి గొంతుతో మంటతో ఇబ్బందిపడ్డాడఉవి. దీనితో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అగర్వాల్‌వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. కలుషిత నీటిని తాగడం వల్లే ఆతడు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన కర్ణాటక గోవాతోపాటు త్రిపురపైనా గెలిచింది. అంతకుముందు గుజరాత్‌తో ఓడినా పంజాబ్‌తో మ్యాచ్‌డ్రా అయింది. త్రిపురతో ముగిసిన తర్వాతరైల్వేస్‌తో ఆడేందుకు సూరత్‌కు బయలుదేరింది విమానంలో ఉండగానే పలు సార్లు మయాంక్ వాంతిచేసుకున్నాడు. అదేసమయంలో ఆతడు తనకు నోరు, గొంతులోమంటగా ఉందని టీమ్‌మేనేజ్‌మెంట్‌కు చెప్పడంతో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. త్రిపుర క్రికెట్ అసోసియేషన్‌ప్రతినిధి మాట్లాడుతూ కర్ణాటక జట్టు సూరత్‌కు వెళ్లిందని, అదేసమయంలో అగర్వాల్ తనకు గొంతులో మంటగా ఉందని చెప్పాడు. వెంటనే విమానం దించి అగర్తలాలోని ఒక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం వైద్యులపర్యవేక్షణలో ఉన్నాడు.


# వాణిజ్యం

# సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు! స్మాల్‌క్యాప్ అప్..మిడ్‌క్యాప్ డౌన్..

**ముంబయి, జనవరి 30:** స్టాక్ మార్కెట్లలో ఒడుదొడుకులు పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 802 పాయింట్లు క్షీణిస్తే, నిఫ్టీ 21,550 పాయింట్ల దిగువనే ముగిసింది. కీలక ఈక్విటీ సూచీలు మంగళవారం చెప్పుకోదగిన నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ మాత్రం 21,550 స్థాయి దిగువన స్థిరపడింది. ఒకదశలో 21,813.05 పాయింట్లకు చేరింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 801.67 పాయింట్లు క్షీణించి 71,139.90 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచి 215.50 పాయింట్లు క్షీణించి 21,522.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.53శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం పెరిగాయి. మార్కెట్లలో మొత్తం ఈ విభాగం కొంత సాను కూలంగా నడిచింది. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి సమీపభవిష్యత్తులో కొలమానాన్ని ప్రకటించింది. 3.65శాతం నుంచి 16.25 శాతానికి చేరుతుం దని తేల్చింది. వివిధ విభాగ సూచీలపరంగా చూస్తే నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 0.96 శాతం పెరిగింది. మీడియా సూచి కూడా 0.41 శాతం, రియాల్టీ సూచి 0.38శాతం పెరిగాయి. ఇక నిఫ్టీలో వినియోగరంగ సూచి 1.16శాతం, ఎఫ్ఎంసిజి సూచి 1.02శాతం, ఫార్మాసూచి 0.87శాతం క్షీణించాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.11గా నడిచింది. అంతకుముందుసెషన్‌లో 83.16లుగా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు నాటికి సూచీతే 0.50శాతం పెరిగి 62,500గా ఉంది. అమెరికా డాలర్‌సూచి 0.13శాతం క్షీణించింది. అమెరికాలో పదేళ్ల బాండ్ల సూచీ రాబడులు కూడా 0.86శాతం క్షీణించి 4.057 గా నమోదయ్యాయి. ఇక కమోడిటీల పరంగా చూస్తే బ్రెంట్ ముడి చమురు మూడు సెంట్లు తగ్గింది. బ్యారెల్‌కు 82.37 డాలర్లుగా నడించింది. యూరోపియన్ మార్కెట్లు కొంత సానుకూలంగానే ఉన్నా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల పెంపు నిర్ణయాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. అమెరికా స్టాక్స్ కూడా కొంతమేర పెరిగాయి. ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లతోపాటు మెగా కాప్ రాబడుల ఫలితాలు, అమెరికా ఆర్థిక గణాంకాలే ఇందుకు కీలకం అయ్యాయి.



# 11% పెరిగిన రెడ్డీస్ నికర లాభం




**హైదరాబాద్, జనవరి 30:** డా.రెడ్డీస్ ల్యాబ్స్ మూడో త్రైమాసికంలో నికరలాభం 11శాతం పెరిగి 1381 కోట్లకు చేరినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే లాభాలు చేకూరినట్లు తెలుస్తోంది. ఔషధ తయారీ కంపెనీ నికరలాభం డిసెంబరు చివరి నాటికి త్రైమాసికంలో పెరగడం కేవలం కంపెనీ అనుసరించిన వ్యూహాల వల్లనేనని తెలుస్తోంది. నిపుణుల సర్వేలో కంపెనీకి 1313 కోట్లు మాత్రమే లాభాలు వస్తాయన్న అంచనాలను తల్లకిందులు చేసింది. రాబడులు ఏడుశాతం పెరిగి రూ.7237 కోట్లకు చేరాయి. సర్వేల్లో అయితే రూ.6982కోట్లు మాత్రమే వస్తాయని చెపితే అంతకుమించి నమోదుచేసింది. కంపెనీ పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు రూ.2034 కోట్లుగా ఉంటాయని, నాలుగుశాతం పెరిగినట్లు వెల్లడించింది. అదే కొన్ని సంస్థల అంచనాల ప్రకారం చూస్తే రూ.1984 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఇక మార్జిన్ కూడా 28.1శాతం నుంచి 28.7 శాతానికి పెరిగింది. మార్కెట్ అంచనాల ప్రకారం 28.4శాతంగా మాత్రమే ఉంది. రెడ్డిల్యాబ్స్ కంపెనీ షేర్లు బిఎస్ఇలో 0.03శాతం పెరిగి 5845.75 రూపాయలుగా కొన సాగాయి. బెంచ్ మార్క్ సెన్సెక్స్ లో 1.11శాతం క్షీణత నమోదయింది.

# 2జి,3జి నిలిపివేయాలని కేంద్రంపై ఒత్తిళ్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** దేశంలో 5జి టెలికం సేవలు ప్రారంభమైనప్పటికీ, 2జి, 3జి సర్వీసులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌పై పనిచేసే ఫీచర్ ఫోన్లను వినియోగించే వారి సంఖ్య కోట్లలోనే ఉంటుంది. దేశీయంగా 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో 2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేయాలని జియో, వొడాఫోన్ ఐడియా తాజాగా ప్రతిపాదించాయి. ప్రభుత్వమే ఇందుకు విధానపరమైన నిర్ణయం తీసుకోవాలంటూ ట్రాయ్‌కు తెలియచేశాయి. దేశంలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చి యేడాది దాటింది. జియో, ఎయిర్‌టెల్ 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను ప్రారంభించే విషయంలో ఇంకా ముందడుగు వేయలేదు. బిఎస్ఎన్ఎల్ ఈ విషయంలో చాలా దూరంలో ఉంది. తాజాగా టెలికం నియంత్రన్ సంస్థ ట్రాయ్, 5జి ఎకోసిస్టమ్‌కు మారేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంప్రదింపుల పత్రాన్ని జారీచేసింది. దీనిపై జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. 2జి/3జి సేవలను పూర్తిగా మూసి వేయాలని ఇందు కోసం ప్రభుత్వమే విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని జియో ట్రాయ్‌కు తెలిపింది. అప్పుడు 4జి,5జి సర్వీసులకు వినియోగదారులుఏ మారతారని అభిప్రాయం వ్యక్తం చేసింది. అనవసర నెట్‌వర్క్ వినియోగ భారమూ తగ్గుతుందని పేర్కొంది. దేశంలో 4జి, 5జి అందుబాటులో ఉన్నా, ఇప్పటికీ పాతకాలపు టెక్నాలజీ అయిన 2జి నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తోందని తెలిపింది. ఇది 5జి వృద్ధికి విఘాతమని అభిప్రాయపడింది. ఎయిర్‌టెల్ మాత్రం దీనిపై తన స్పందనను తెలియచేయలేదు. వయో వృద్ధులు, పేదలు ఇప్ప టికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. వీరంతా 4జి లేదా 5జికి మారాలంటే అందుకు తగిన హ్యాండ్‌సెట్ కొనుగోలు చేయాలి. ఇందుకోసం కనీసం బడ్జెట్ రూ.5 వేలపైనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే 2జి, 3జి సర్వీసుల మూసివేత సాధ్యమవుతుంది. దీనికి పరిష్కారాన్నీ వొడాఫోన్ తన అభిప్రాయంలో భాగంగా తెలియచేసింది. హ్యాండ్ సెట్ కొనుగోలుకు రాయితీ ఇవ్వాలని ప్రతిపాదించింది. అప్పుడే కొత్త టెక్నాలజీని అందుకోవడం సాధ్యమవుతుందని తెలిపింది. రాయితీ కోసం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ అండ్‌ను వినియోగించాలని కోరింది. ప్రస్తుతం రూ.77,133 కోట్ల మేర యూఎస్ఓఎఫ్ కార్పస్ ఉంది.



# బజాజ్ ఫిన్‌సెర్వ్ నికరలాభం రూ.2158 కోట్లు




**ముంబై, జనవరి 30:** బజాజ్ ఫిన్‌సెర్వ్ మూడో త్రైమాసికంలో 22శాతం నికరలాభాలను పెంచుకోగలిగింది. డిసెంబరు చివరినాటికి ముగిసే మూడునెలల కాలానికిగాను 2158 కోట్ల నికరలాభం ఆర్జించింది. విభిన్నరంగాలకు ఆర్థికసేవలు విస్తరించిన ఈ గ్రూప్ ఏడాది క్రితం ఇదే కాలంలో 1782 కోట్లు ఆర్జించింది. కంపెనీ మొత్తం రాబడులు 29,038 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది ఇదే కాలంలో 21,755 కోట్ల నుంచి గణనీయంగా పెరిగినట్లు బజాజ్ ఫిన్‌సెర్వ్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక త్రైమాసికంలో వడ్డీ రాబడులు కూడా 10,430 కోట్ల నుంచి 13,922 కోట్లకు పెరిగాయి. కంపెనీ మొత్తం ఖర్చులు కూడా 23,609 కోట్లకు పెరిగాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ అనుబంధ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ కంపెనీ వాటాదారుల లాభాలు రూ.108 కోట్లుగా అంచనా వేసింది. అంతకుముందున్న రూ.81 కోట్ల నుంచి 33శాతం పెంచుకోగలిగింది. భీమాయేతర విభాగం బజాజ్ అలయంజ్ జనరల్ బీమా నికరలాభం రూ.281 కోట్ల వద్దనే ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.278 కోట్లు కాగా స్వల్పంగా పెరిగింది.

**న్యూఢిల్లీ, జనవరి 30:** టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ చైర్మన్‌గా అనిల్ కుమార్ లాహోటీ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఇంతకుముందు భారతీయ రైల్వే బోర్డు చీఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. పిడి వాఘేలా పదవీకాలం ముగియడంతో గత నాలుగు నెలలుగా ట్రాయ్ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఈ నియామకం జరిగింది. 65 యేళ్ల వయసు వచ్చేవరకు, లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అనిల్ కుమార్ లాహోటీ ట్రాయ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. అనిల్ కుమార్ నియామకంపై ఇండస్ట్రీస్ బాడీ సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ హర్షం వ్యక్తం చేశారు. దేశీయ టెలికం రంగం వృద్ధికి ఇలాంటి అనుభవమైన వ్యక్తుల మార్గదర్శకం అవసరమన్నారు.

# ట్రాయ్ ఛైర్మన్‌గా రైల్వే బోర్డు మాజీ చీఫ్

# అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ లిస్టింగ్ ర్యాలీ..

**ముంబై, జనవరి 30:** అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ ఐపిఒ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు ఏకంగా 121 శాతం ప్రీమియం రేటు రూ.310 వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడింది. దీనికి తోడు జాబితా అయిన కొద్దిసేపటికే స్టాక్ రూ.320 స్థాయికి పెరిగింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన పెట్టుబడిదారులు ఒక్కో షేరుపై రూ.180 లాభాన్ని తొలిరోజే అందుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంలో మునిగిపోయారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో షేర్ ప్రైస్ బ్యాండ్ రేటును రూ.133-140గా నిర్ణయించింది. జనవరి 19న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైన ఐపిఒ జనవరి 24న క్లోజ్ చేయబడింది. కంపెనీ ఈ ఐపిఒ నుంచి రూ.60.16 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 41.37లక్షల తాజా ఈక్విటీ షేర్లతో పాటు 1.6 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో పెట్టుబడిదారులకు విక్రయించింది. కంపెనీఐపిఒలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులకోసం లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన పెట్టుబడిదారులు కనీసం పెట్టుబడిగా రూ.1.40 లక్షలు పెట్టుబడిగాపెట్టారు. అదే సమయంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.16.69 కోట్లను సమీకరించింది.

# అదానీ టోటల్‌గ్యాస్ నికరలాభం వృద్ధి




**ముంబై, జనవరి 30:** అదానీ గ్రూప్‌లోని అదానీ టోటల్ గ్యాస్ నికరలాభం 17.61శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో రాబడులు కూడా అంచనాలను అధిగమించాయి. లాభాలు 176.64కోట్లకు నమోదు అయ్యాయి. గతఏడాది ఇదేకాలంలో 150.19 కోట్లుగా ఉంది. రాబడులు 4.9శాతం పెరిగి రూ.1156.1 కోట్లుగా నమోదయ్యాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న నిర్వహణ లాభాలు 25.3శాతం పెరిగి రూ.288 కోట్లకు పెరిగాయి. మార్జిన్ సైతం 411 బేసిస్‌పాయింట్లు పెరిగింది. 20.79 శాతం నుంచి 24.91శాతంగా నమోదయింది. నికరలాభం 17.61శాతం పెరిగి రూ.176.64 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఎక్ఛేంజీలకు నివేదిచ్చింది. కంపెనీ మొత్తం సిఎన్జీ స్టేషన్లు 505కి పెంచింది. కొత్తగా 45 సిఎన్జి స్టేషన్లను ప్రారంభించింది. మొత్తం పిఎన్‌జి హోం కస్టమర్లు 7.79 లక్షలకు పెరిగారు. కొత్తగా 74,501 డొమెస్టిక్ కనెక్షన్లు వచ్చాయి. పారిశ్రామిక కమర్షియల్ పిఎన్జీ కనెక్షన్లు 8071 కోట్లకు పెరిగాయి. కొత్తగా 636 మంది కస్టమర్లు వచ్చినట్లు కంపెనీ వివరించింది.సిఎన్‌జి, పిఎన్‌జి సమిష్టిగా 13శాతం పెరిగి రోజుకు 633 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు పెరిగినట్లు తేలింది. కంపెనీ ఇప్పటివరకూ 11,712 అంగుళాల నిడివి ఉన్న కిలో మీటర్ల ఉక్కుపైపులైన్‌నిర్మాణం పూర్తిచేసింది. అదానీ టోటల్‌గ్యాస్ ఎక్ఛేంజీల్లో 0.94శాతం దిగువన ముగిసాయి. అంతకుముందు బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1.16 శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.